


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 334 | కర్నూలు | శనివారం జనవరి 03 2026

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## నూతన సంవత్సరంలో పట్టుదలతో ముందుకు సాగాలి..

### దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు

నూతన సంవత్సరంలో దేశ ప్రజలు దృఢచిత్తం, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ రాబోయే రోజుల్లో తమ లక్ష్యాలను చేరుకోవాలని తాను ఆశిస్తున్నానని అన్నారు. ప్రజలు నూతన ఏడాదిలో చేసుకున్న తీర్మానాలకు అనుగుణంగా ఆత్మశక్తితో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా సంస్కృత శ్లోకాన్ని కూడా ప్రధాని షేర్ చేశారు. విజయం తథ్యమని, పట్టుదలతో ఎలాంటి సంకోచాలు లేకుండా, అప్రమత్తతతో సౌభాగ్య జీవన మార్గంలో ముందడుగు వేయాలనే శ్లోకాన్ని ఆయన షేర్ చేశారు. స్థిర చిత్తం, లక్ష్యంపై స్పష్టతే విజయానికి పునాదులు అని అన్నారు జీవిత లక్ష్యం ఏంటో తెలియజెప్పే మరో సంస్కృత స్లోకాన్ని కూడా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. జ్ఞానం, సంపద, ధైర్యం, శక్తిసామర్థ్యాలు, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు, నైపుణ్యాలు, మేధో సామర్థ్యాలు, సహనం, సహృదయత పెంపొందించుకోవడమే జీవిత లక్ష్యమని ఉపదేశించే పద్యాన్ని నెటిజన్లతో ప్రధాని షేర్ చేశారు. అటు భారతీయ అధ్యాత్మిక సంప్రదాయాన్ని, నేటి ఆధునిక ప్రపంచ లక్ష్యాలను మేళవిస్తూ స్ఫూర్తివంతంగా జీవితంలో ఎలా ముందడుగు వేయాలో వివరిస్తూ ప్రధాని ఈ శ్లోకాలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు.ఇక దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న వందేభారత్ స్లీపర్ రైలును ప్రధాని జనవరి 20న ప్రారంభించనున్నారు. తొలి రైలు కోల్‌కతా, గువాహటి మధ్య నడుస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ఇక ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి సూరత్-బిలిమోరాల మధ్య తొలి సెక్షన్ 2027 ఆగస్టు 15 కల్లా అందుబాటులోకి వస్తుందని కూడా రైల్వే మంత్రి పేర్కొన్నారు.



## ఫిబ్రవరి 1న వార్షిక బడ్జెట్..

। కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలకు సిద్ధమవుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ప్రతియేటా కేంద్ర ఆర్థిక మంత్రి వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పిస్తారన్న విషయం తెలిసిందే. 2017 నుంచి ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టే సంప్రదాయం కొనసాగుతోంది.ఈ సారి కూడా అదే తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అదే సమయంలో బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన తేదీలు కూడా ఇంకా ప్రభుత్వం ప్రకటించలేదు. అయితే, ఈ సారి బడ్జెట్‌లో మధ్యతరగతి, రైతులు, యువత, మహిళలు, వ్యవసాయం, తయారీ రంగాలు, ఉపాధి సృష్టి వంటి అంశాలపై దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు.



## టోల్ వసూళ్లను నిలిపేయండి..

### కేంద్రమంత్రికి టీడీపీ ఎంపీ విజ్ఞప్తి..

అమరావతి, జనవరి 2(శ్రీచక్ర) : సంక్రాంతి సందర్భంగా టోల్‌ప్లాజాలో టోల్ వసూళ్లను నిలిపివేయాలంటూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని టీడీపీ ఎంపీ సనా సతీష్ కోరారు. సంక్రాంతికి హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఏపీలోని సొంత గ్రామాలకు వస్తారని.. ఫలితంగా హైదరాబాద్-విజయవాడ రహదారిపై విపరీతమైన రద్దీ ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని టోల్ వసూళ్లు నిలిపివేయాలని కేంద్రాన్ని కోరారు.సంక్రాంతి పండుగ కారణంగా హైదరాబాద్‌లో ఉంటున్న ఏపీ వాసులు పెద్ద ఎత్తున తమ తమ స్వస్థలాలకు వెళ్తుంటారని.. ఫలితంగా హైదరాబాద్-విజయవాడ రహదారిపై తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందన్నారు ఎంపీ సనా సతీష్. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు, కీసర టోల్ ప్లాజాల వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడి గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతుందన్నారు. ఈ కారణంగా తెలుగు ప్రజలకు సమయం ఆదా అవ్వడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు టోల్‌ప్లాజాల వద్ద టోల్ వసూళ్లను మాఫీ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు ఎంపీ సనా సతీష్. జరిగి ఇళ్లకు క్షేమంగా చేరుకుంటారని అన్నారు. సంక్రాంతి పండుగను అందరూ సాంప్రదాయ బద్దంగా జరుపుకునేందుకు అవకాశం కలుగుతుందని.. తమ విజ్ఞప్తిని పరిశీలించాలంటూ కేంద్ర మంత్రిని కోరారు ఎంపీ.



## విషం సరఫరా చేస్తున్నారు..

### ఇండోర్‌లో కలుషిత తాగునీటి మరణాలపై రాహుల్ నిప్పులు

భోపాల(శ్రీచక్ర)ా: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లో కలుషిత నీరు తాగి 10 మంది మృతి చెందడం, పెద్ద సంఖ్యలో జనం అనారోగ్యానికి గురికావడంపై కాంగ్రెస్ అగ్రనేత అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారతదేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరాల్లో ఒకటైన ఇండోర్‌లో తాగునీటి కాలుష్యం ఏమిటని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇండోర్‌లో నీరు లేదనీ, విషం మాత్రమే ఉందని నిప్పులు చెరిగారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ప్రభుత్వం విషాదం నెలకొంది. పేదలు నిస్సహాయిలుగా ఉన్నారు. వారికి అని రాహుల్‌గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.మురికి, దుర్వాసన వచ్చే నీటి గురించి ప్రజలు పదే పదే ఫిర్యాదు చేసినప్పటికీ వారి ఫిర్యాదులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ం బాధ్యులైన అధికారులు, అని రాహుల్ వరుస ప్రశ్నలు సంధించారు. కలుషిత నీటి గురించి ప్రశ్నించిన మీడియాపై మధ్యప్రదేశ్ మంత్రి కైలాస్ విజయవర్గీయ అభ్యంతకర వ్యాఖ్యలు చేయడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు.



## పెట్టుబడుల సాధనలో ఏపీ మరో రికార్డు



అమరావతి, జనవరి2 :(శ్రీచక్ర) బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా నివేదికలో పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచింది. ఈ నివేదికను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ట్వీట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకువెళుతుంది అంటూ ఈ విషయాన్ని పంచుకున్నారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో 9 నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని తెలిపారు. 13.1 శాతంతో ఒరిస్సా, 12.8 శాతంతో మహారాష్ట్రాలకు రెండు మూడు స్థానాలు వచ్చాయి. దేశం మొత్తం పెట్టుబడుల్లో 51.2 శాతం ఈ మూడు రాష్ట్రాలు సాధించాయి. దేశవ్యాప్తంగా పెట్టుబడి ప్రకటనలు 26.6 లక్షల కోట్లని నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా 11.5 శాతం వృద్ధి సాధించింది. వేగవంతమైన నిర్ణయాలు, స్థిరమైన విధానాలే ఏపీ విజయానికి కారణమని తెలిపారు. పోర్ట్ లు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఎనర్జీ, డిజిటల్ మౌలిక వసతులపై ఏపీ దృష్టి సారించిందని పేర్కొన్నారు. మ్యానిఫ్యాక్చరింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మొబిలిటీ రంగాల్లో ఏపీకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. దేశంలోనే పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని చెప్పుకొచ్చారు. కనెక్టివిటీ, ఫ్రెండ్లీ పాలసీలు కలిగి ఉండటంతోనే ఏపీ తొలి ఎంపికగా మారిందని వెల్లడించారు. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధి ఏపీ రథసారధి అంటూ ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## భూ వివాదాల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం: సీఎం చంద్రబాబు



అమరావతి, జనవరి2(శ్రీచక్ర) : రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీవ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి ఇవాళ(శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## మచిలీపట్నం పోర్టుని ఏడాదిలో పూర్తి చేస్తాం: మంత్రి రవీంద్ర



కృష్ణాజిల్లా, జనవరి2(శ్రీచక్ర) : మచిలీపట్నం పోర్టు ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. దాదాపు రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నా మని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర.పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని వివరించారు మంత్రి కొల్లు రవీంద్ర.పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని

## పాతాళగంగ ప్రాంతంలో చిరుత సంచారం

శ్రీశైలం(శ్రీచక్ర) శ్రీశైల పాతాళగంగ మెట్ల దారిలో సత్యనారాయణ శాస్త్రి ఇంటి ముందు భాగంలో గురువారం అర్ధ రాత్రి 2 గంటల 30 నిమిషాల ప్రాంతంలో చిరుతపులి సంచరించడం జరిగింది.ఇది సీసీ కెమెరాలో రికార్డు అవ్వడంతో ఆయన వెంటనే చిరుత పులి సంచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈఓ శ్రీనివాసరావు, చైర్మన్ రమేష్ నాయుడు సమాచారం తెలిసిన వెంటనే ఆ ప్రాంతంలో లో ఉండే స్థానికులు,భక్తులను అప్రమత్తం చేశారు. ఈ మెట్ల మార్గం ద్వారానే భక్తులు తెల్లవారు జామున పాతాళ గంగలో స్థానాలు ఆచరించడానికి నిత్యం వేలాది మంది భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు.పాతాళ గంగ, సమీపన స్థానికులు నివాసం సంచారాన్ని తెలియజేస్తు అందరిని జాగ్రత్తగా ఉండాలని ఆలయ అధికారులు సూచనలు చేశారు.

# సంపాదకీయం

## రసవత్తరంగా బెంగాల్ రాజకీయం

పశ్చిమ బెంగాల్ ప్రస్తుతం ఒక నిర్ణయాత్మక రాజకీయ పర్వంలో ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమవుతోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 2011లో లెఫ్ట్ ఫ్రంట్‌ను ఓడించినన తర్వాత తొలిసారిగా రాష్ట్ర రాజకీయ వాతావరణం కాస్త గందరగోళంగా, అస్థిరంగా ఉంది. ఒకప్పుడు మమతా బెనర్జీకి ఎదురులేదు. ఆమె వ్యక్తిత్వం, మార్పు తీసుకువస్తానన్న ఆమె వాగ్దానం చుట్టూ తిరిగిన రాజకీయ కథనం ప్రస్తుతం మరింత గందరగోళాన్ని ప్రతిబింబిస్తోంది. 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఎంసి సర్కార్‌కు ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగానే ఉంది. ఇక బిజెపి రాష్ట్రంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు దాదాపు కనుమరుగైన స్థితినుంచి వామపక్షాలు కోలుకుని కాస్త తమ ఉనికిని చాటుకుంటున్నాయి. ఇక కోల్‌కతా సివిల్ పోల్స్ ఫలితాలు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా రోడ్ షోలు సంస్థాగత జోక్యం, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో మారుతున్న రాజకీయ సెంటిమెంట్లు రాబోయే ఎన్నికల ఫలితాలు 2021 మాదిరిగా ఉండబోవని సూచిస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో రాజకీయచిత్రం మారవచ్చు. త్రిముఖ పోటీలే ఉండవచ్చు. ప్రతి పార్టీ మరో పార్టీతోనే కాక, సొంత పార్టీలో తిరుగుబాటుదారులతో గట్టి పోటీ ఎదుర్కొనే పరిస్థితి రావచ్చు. 15 ఏళ్ల పాలన ప్రభుత్వ వ్యతిరేకతనే కాదు పాలకులకు అలసటను కూడా తెస్తుంది. ప్రభుత్వ నియామకాల్లో అవినీతి ఆరోపణలు, స్థానిక విద్యుత్ బ్రోకర్లపై పెరుగుతున్న ఆగ్రహం, సంక్షేమ పథకాల లబ్ధి పంపిణీలో రాజకీయ జోక్యంపై ఆందోళనలు ఉండనే ఉన్నాయి. ఒకప్పుడు భావోద్వేగశక్తిగా, విప్లవాత్మకంగా భావించిన మా మాటీ -మనుష్ కథనం ఆరోపణలకు కేంద్రంగా మారింది. అధికార వికేంద్రీకరణ వల్ల కొన్ని చోట్ల నియంత్రణ మరింత కఠినంగా మారింది. అయినా, బెంగాల్‌లో ప్రభుత్వ వ్యతిరేకత అంత తీవ్ర స్థాయిలో లేదు. వ్యవస్థపై అసంతృప్తి ఉన్నా, మమతా బెనర్జీని తిరస్కరించే అంతగా మారలేదు. రాష్ట్రంలో పేద కుటుంబాలకు అండగా మమతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్ష్మీ భండార్, కన్యశ్రీ, స్వాస్థ్య సతి, రూపశ్రీ వంటి సంక్షేమ పథకాలు ఆమెకు వ్యక్తిగతంగా తిరిగి అధికారం అందించే గ్యారంటీగా నిలుస్తున్నాయి. బెంగాల్‌లో ఉన్న సెంటిమెంట్ ప్రభుత్వంలో మార్పును డిమాండ్ చేసే స్థాయిలో లేదు. టిఎంసి ప్రభుత్వం స్థానిక నాయకత్వంపై వస్తున్న ఆరోపణలను చక్కదిద్ది, సజావుగా సంక్షేమం అందేటట్లు చూడగలమని ఒప్పించాలి. ప్రభుత్వం మనుగడ సాగించాలంటే ఇది తప్పదు. మమతా బెనర్జీ ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించి, అధికారం తిరిగి చేజిక్కించుకునేందుకు తగిన విధంగా మార్చగలరా అన్నదే అధికార పార్టీ ఎదుర్కొంటున్న ప్రశ్న. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో సంక్లిష్టతకు తగిన సమాధానం దొరికింది. టిఎంసి విజయం సాధించి మహా నగరంపై తన నియంత్రణ నిలుపుకుంది. పాలక పార్టీకి ప్రస్తుతానికి ముఖ్యమైన ఆధిక్యత లభించింది. కోల్‌కతా కేవలం ఓ నగరం కాదు. రాజకీయంగా బలమైన ఘనమైన అడ్డా. దానిని నిలుపుకోవడం వల్ల క్షేత్రస్థాయిలో విమర్శలు, ఎన్నికలలో ఓటర్ల మద్దతు తగ్గుతుందన్న వాదనలో అర్థం లేదనే ప్రభుత్వ ధీమాకు బలం చేకూరింది. బిజెపికి సంబంధించినంత వరకూ స్థానిక ఎన్నికలు ఆ పార్టీ సంస్థాగత లోపాలను బయటపెట్టాయి. గత పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ దీటైన బలాన్ని ప్రదర్శించినా, నగర రాజకీయాల యంత్రాంగంలో తనను మమేకమైపోయేందుకు చేస్తున్న కృషిలో అది చాలా కష్టపడింది. వార్డు స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం కాకపోవడం అభ్యర్థుల ఎంపికలో లోపాల వల్ల బిజెపి చెప్పినంత బలంగా తనను తాను నిరూపించుకోలేకపోయింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే పర్యటనలు, రోడ్ షోలు, ఘనమైన ప్రసంగాలు, ఈ లోపాన్ని సవరించడమే లక్ష్యంగా పెట్టుకుని సాగాయి. బెంగాల్‌ను కైవసం చేసుకోవడం తమ పరిధికి మించిన పనిగా అంగీకరించేందుకు బిజెపి ఇష్టపడడం లేదని ఆయన ఉనికి సూచిస్తోంది. ఈ రోడ్ షో వల్ల రెండు ప్రయోజనాలు. అవి పార్టీ కేడర్‌ను ఉత్తేజపరుస్తాయి. కేంద్ర నాయకత్వం తమకు రాష్ట్రంలో అండగా ఉందని మద్దతుదారులకు భరోసా కల్పిస్తాయి. అయినా, రాష్ట్రంలో నమ్మకమైన నాయకత్వం నిర్మాణంలో, అంతర్గత వర్గ వివాదాలు, అస్థిరతను చక్కదిద్దడంలో ఇటువంటి ప్రయోగాలు ఏమాత్రం పనిచేస్తాయనే ప్రశ్న మిగిలే ఉంది. బిజెపి ప్రచారం ఎక్కువగా శాంతి భద్రతలు పరిరక్షణ, రాజకీయ హింసను నిర్మూలన, సుస్థిరమైన పాలన వంటి వాగ్దానాలకే పరిమితమైంది. అయితే, దానిని విజయం అది ఏ మేరకు బెంగాల్ నిర్దుష్ట మోడల్ పాలన అందించగలదనే అంశంపైనే ఆధారపడి ఉంది. మరో పక్క, లెఫ్ట్‌ఫ్రంట్ ఆచీతూచి అడుగులు వేస్తూ తన బలాన్ని పెంచుకునే స్థితిలో ఉంది. దీనిని పునరుజ్జీవనం గా అనలేం కానీ, పూర్తిగా తోసిపుచ్చలేం. కోల్‌కతా, అనేక జిల్లాలలో లెఫ్ట్‌ఫ్రంట్ ఓట్ల షేర్ మెరుగైంది. టిఎంసి, బిజెపి రెండింటి పట్ల భ్రమలు కోల్పోయిన ఒక వర్గం పాలక పక్షానికి ప్రత్యామ్నాయంగా కాకుండా రాజకీయ శూన్యం భర్తీ చేసేదిగా వామపక్షం వైపు చూస్తోంది. చాలామంది యువకులు, యువ ఓటర్లు, ముఖ్యంగా విద్యార్థులు, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు వామపక్షాల వైపు మొగ్గుచూపుతున్నారు. వామపక్షం పాలనలో నిబద్ధతతో పని చేసిన పాలనా వ్యవస్థలను జ్ఞప్తి చేసుకుంటున్నారు. వామపక్షాలు గతంపై ఆధారపడకుండా, నిరుద్యోగం, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఆందోళనలను ఎదుర్కొంటున్న ఈ తరానికి తమ పాలన ఎలా ఉంటుందో వ్యక్తపరచి, నచ్చచెప్పడం, సందర్భోచితంగా మారడం అవసరం. 2026 ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభంజనం వచ్చే అవకాశం లేనందున, సంప్రదింపులే కీలకం కాగలవు. సంఖ్యాపరంగా, సంస్థాగత కోణంలోనే కాక, పాలనాపరంగా టిఎంసి అధికారం . మమతా బెనర్జీ వ్యక్తిగత చరిష్మా, వ్యక్తిగతంగా ప్రజలతో మమేకమయ్యే స్వభావం, నాయకత్వం, సంక్షేమ పథకాలు ఆ పార్టీకి కొండంత బలం.

## కమిటీ రోడ్డు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు రహదారి నిర్మాణం కొరకు ఐదు కోట్ల రూపాయలతో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ,





ఎమ్మిగనూరు, జనవరి, 2 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ నుండి రహదారి నిర్మాణ పనులను ఐదు కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మిగనూరు?మాలపల్లి? కోసిగి పూర్తిగా అద్వానమైన రహదారి అభివృద్ధి పనులకు. ఎమ్మెల్యే బీవీ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ దాదాపు 30 ఏళ్ల క్రితం ఈ రహదారిని దివంగత నేత మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారని తెలిపారు.ఇప్పుడు కూడా ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి రహదారి నిర్మాణ ఆధునీకీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రహదారి పనులు పూర్తయితే రెండు మండలాల చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రాంత రైతులకు పంటల రవాణా మరింత సులభతరం అవడంతో పాటు,వ్యాపారులు,మార్కెట్ యార్డు కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబి శాఖ అధికారులు, మునిసిపల్ కమిషనర్ ,కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, పట్టణ మరియు మండల నాయకులు మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గత టిడిపి ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరయ్యేది ఎన్నడు.....? ,





ఎమ్మిగనూరు,జనవరి, 2 (శ్రీ చక్ర ):- కర్నూలు జిల్లాలోని గత టిడిపి ప్రభుత్వ హయంలో నిర్మించిన 2019వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వము వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయకపోవడంపై రైతులు, మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం కచ్చ సాధింపుల్లో భాగంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులను మంజూరు చేయలేదు. అప్పటి టిడిపి ప్రభుత్వ హాయంలో సగం బిల్లులు మంజూరైన కానీ మిగతా సగం బిల్లులను నేటికీ కూడా మంజూరు చేయడంలో టిడిపి ప్రభుత్వం చాలా మొద్దు నిద్రను వ్యవహరిస్తుందని అన్నదాతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 2019 వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం లక్షన్నర రూపాయలను ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చినా కూడా మంజూరైన బిల్లులు నేటికి లబ్ధిదారుల ఖాతాలకు మంజూరు చేయకుండా కూటమి ప్రభుత్వం చాలా మొండి వైఖరిని అవలంబిస్తుందని గృహ నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు.అప్పటి టిడిపి ప్రభుత్వ హాయంలో మంజూరైన గృహ నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులను మంజూరు చేయడం లేదంటూ మంత్రాలయం, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, కోసిగి,కౌతాళం మండలాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన ఎన్ డి ఏ కూటమి టిడిపి ప్రభుత్వం తక్షణమే 2019 వ సంవత్సరంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్న?ళ8:35 జూఎ, 2/1/2026ఠ +91 97038 60909: అన్నదాతలు,మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్లో ఉన్న 2019 వ సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు వెంటనే బిల్లులను మంజూరు చేయకుండా అధికారంలోకి వచ్చి రెండేళు గడిచిన కూడా నేటికీ టిడిపి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాలబ్ధిదారులకు బిల్లులను మంజూరు చేయకపోవడంపై అన్నదాతలు,మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాబోయే పంచాయతీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు వెంటనే బిల్లులను మంజూరు చేసే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## జాతీయస్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్ లో గెలుపు పొందిన కర్నూలు క్రీడాకారులు

### క్రీడాకారులను అభినందించిన డీఐజీ / కర్నూల్ ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, జనవరి 02 (శ్రీచక్ర): డిసెంబర్ 27 , 28, 29 తేదీలలో హైదరాబాదులోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 5వ జాతీయస్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ ట్రెడిషనల్ ఆర్చరీ నుండి 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 7 బంగారు పథకాలు, 6 సిల్వర్ పథకాలు, 10 కాంస్య పథకాలు సాధించారు. బంగారు పతకాలు పొందిన విద్యార్థులు విమల్,స్కందన్, మాధురి, లలిత, భావేష్, ప్రమోద్, శ్రీజ, వెండి పతకాలు పొందిన విద్యార్థులు హోమిత, కృతిక, అవంతిక, తన్‌వీర్, ఈషిత, హుస్సేన్. జాతీయస్థాయిలో బంగారు పతకాలు కైవసం చేసుకోవాలంటే చాలా కష్టతరమైన విషయం అని, గోల్డ్ మెడల్స్ సాధించిన వారిలో కర్నూలు కు చెందిన క్రీడాకారులు ఉండడం గర్వించదగ్గ విషయమని, ఇంకా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని డిఐజి శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెడిషనల్ ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, క్రీడాకారులైన తల్లిదండ్రులలో కర్నూల్ త్రీ టౌన్ ఎస్ఐ ఏ.పీ. శ్రీనివాసులు , కర్నూల్ డీఎస్పీ ఆఫీస్ లో పనిచేస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ మాధవి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణను పరిరక్షించాలి : న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి



కర్నూలు లీగల్, జనవరి 2(శ్రీ చక్ర): ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కోర్టులోని న్యాయసేవా సదన్ లో వాయు కాలుష్య శాఖ అధికారులు మరియు ఎన్జీవోలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని పర్యావరణపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు నీటి కాలుష్యము, శబ్ద కాలుష్యం, నేల కాలుష్యం మరియు ఫ్యాక్టరీలో వ్యర్థాల దుర్వినియోగంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు ఎన్జీవోస్ అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కోర్టు ఆవరణలో జడ్జి మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ పివి కిషోర్ రెడ్డి, అసిస్టెంట్ పర్యావరణ ఇంజనీర్ వెంకట సాయి కిషోర్, అనలిస్ట్ ఇమ్రాన్, రామకృష్ణ, పవన్, ఎన్జీవో శ్రీనివాసులు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరాం, న్యాయ వాది బాలాజి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మఠంలో స్వర్ణ పల్లకోత్సవం



మంత్రాలయం, జనవరి 2,(శ్రీ చక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శుక్రవారం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని స్వర్ణ పల్లకి లో ఉంచి అశేష భక్తుల నడుమ, భాజా భజంత్రీలు , మంగళ వాయిద్యాల మధ్య , శ్రీ రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం సెక్యూరిటీ ఇంచార్జ్ రమేష్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు తడక లేకుండా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలి

### కాచాపురం గ్రామ సర్పంచ్ జయమ్మ





మంత్రాలయం , జనవరి 2,(శ్రీచక్ర) : తప్పులు తడక లేకుండా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలని కాచాపురం గ్రామ సర్పంచ్ జయమ్మ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కాచపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్ర తో ముద్రించిన కొత్త పాసు పుస్తకాలను రాంపురం గ్రామంలోని వారి స్వగృహంలో వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షులు భీంరెడ్డి, ఆర్ఐ జనార్ధన్ రావు తో కలిసి రైతులకు అందజేశారు. అలాగే మండల పరిధిలోని , ఖగ్గల్ గ్రామంలో తహశీల్దార్ రమాదేవి ,పరమాన్ దొడ్డి , సీనియర్ అసిస్టెంట్ జయరామరెడ్డి , కల్లుదేవకుంట ,గ్రామంలో సరస్వతమ్మ, 52 బసాపురం , ఆర్ఐ జనార్దన్ రావు , కాచాపురం గురురాజ్ రావు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రాజముద్ర తో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొత్త పాసు పుస్తకాలు తీసుకోనే రైతులు, పాతవి వెనక్కి ఇచ్చి అవి తీసుకోవాలన్నారు. ఖగ్గల్ గ్రామంలో 312 ,కాచాపురం 123 , కల్లుదేవకుంట 547,బసాపురం 491, పరమాన్ దొడ్డి లో 226మంది రైతులకు ఈకేవైసీ ద్వారా కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందిచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో , గ్రామ సచివాలయం అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సముదాయ పనులను పరిశీలించిన పీఠాధిపతి



మంత్రాలయం, జనవరి 2,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ సుయతీంద్ర 200 వసతి సముదాయ గదుల పై నూతనంగా నిర్మిస్తున్న మరో 200 గదుల సముదాయాన్ని పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శుక్రవారం పరిశీలించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం మంత్రాలయానికి భక్తులు భారీగా తరలివస్తున్న దృష్ట్యా మంత్రాలయం క్షేత్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా 200 గదుల సముదాయాన్ని సందర్శించి రెండు అదనపు అంతస్తులు నిర్మిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ విస్తరణ మరో 200 గదులను జోడిస్తుంది, భక్తులకు వసతి సౌకర్యాలను గణనీయంగా పెంచుతుందని శ్రీ మఠం ఇంజనీర్ సురేష్ కొణాపూర్ తెలిపారు.

## జిల్లా ఎస్పీ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన.. మంత్రాలయం సీఐ రామానులు

మంత్రాలయం, జనవరి 2,(శ్రీచక్ర) : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు శుక్రవారం మంత్రాలయం సీఐ రామానుజులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు డిఐజి గా పదోన్నతి పొందిన శుభ సందర్భంగా సీఐ రామానుజులు పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.



# సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

## డయల్ యువర్ కమిషనర్‌కు 34 ఫిర్యాదులు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, జనవరి 2 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో వివిధ కాలనీలకు చెందిన 34 ఫిర్యాదులను ఆయన విని, సంబంధిత విభాగధికారులతో సమన్వయం చేసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ, నగరపాలక సంస్థ పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరు ఎప్పటికప్పుడు విభాగాధిపతులు పర్యవేక్షించాలని, చట్టపరిధిలో సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, మంజూర్ బాష, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన విన్నపాల్లో కొన్ని 1. షరీన్ నగర్, రామాలయం లైన్లో సిసి రహదారి నిర్మించాలని భాను ప్రకాష్ విన్నవించారు. 2. సంతోష్ నగర్ పంచముఖి నగర్ నందు డబ్ల్యూబియం రహదారి నిర్మించాలని బి.అయన్న కోరారు. 3. ఎస్ఏపి క్యాంపు తూర్పు ప్రవేశ మార్గం వద్ద అనధికార స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని కేశవరావు కోరారు. 4. పెద్దపాడు రోడ్డు గీత లక్ష్మి నగర్ నందు వీధి దీపాలు వెలగడం లేదని, చెత్త సేకరించడం లేదని వై.నాగరాజు పేర్కొన్నారు. 5. ప్రకాష్ నగర్ సుంకులమ్మ గుడి వద్ద డ్రైనేజీ బ్లాక్ అయిందని ఇశాక్ అహ్మద్ విన్నవించారు. 6. రాఘవేంద్ర నగర్ నందు పూడికతీత పనులు చేపట్టాలని ధనుంజయ్ విన్నవించారు. 7. విజయ్ లక్ష్మి నగర్ - 2, క్రిష్ణా నగర్ 9/3 వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని రాముడు, సుబ్రహ్మణ్యం కోరారు.

# స్వచ్ఛతలో నగరానికి అగ్రస్థానమే లక్ష్యం

## స్వచ్ఛ నగర సాధనకు ప్రజల సహకారం అవసరం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

## 'స్వచ్ఛ సర్వేక్షన్' మార్గదర్శకాల అమలుపై సమీక్ష



కర్నూలు, జనవరి 02 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పారిశుద్ధ్య విభాగ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కమిషనర్ నివాస కార్యాలయంలో 'స్వచ్ఛ సర్వేక్షన్' మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం కమిషనర్ నిర్వహించారు. నగర స్వచ్ఛతను మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు, సిబ్బంది మరింత చురుగ్గా పనిచేయాలని కమిషనర్ సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు, విధివిధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను చైతన్యపరిచే ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. వాల్ పెయింటింగ్స్, మైక్ అనౌన్స్మెంట్లు, వార్డుల మధ్య స్వచ్ఛత పోటీల ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై మరింత అవగాహన పెంచాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ? స్వచ్ఛ నగర సాధన అనేది కేవలం నగరపాలక బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామిగా మారినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం, ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారితీస్తాయన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయంగా పనిచేస్తూ కర్నూలును ఆదర్శ స్వచ్ఛ నగరంగా నిలబెడదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్, డిఈఈ పవణ్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్లు నాగరాజు, మంజూర్ బాష, స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ గ్రామ సభల్లో రాజముద్రతో కూడిన 94 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికర్నూలు, జనవరి 02 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు 141 గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభలలో రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన 94 వేల 90 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు..శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పంపిణీ చేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలో యజమాని పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, సామాజిక హోదా, ఫోటో తదితర వివరాలు అన్ని ఉంటాయన్నారు.. క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే సంబంధిత పొలం వివరాలు అని వస్తాయన్నారు.. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు... రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ రైతులను కోరారు.. యూరియా, పురుగు మందులు, ఎరువులు ఎక్కువగా వాడడం ద్వారా ఆరోగ్యం మీద ఎక్కువ ప్రభావం చూపిస్తాయని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు .. ప్రజలు సంపాదించుకున్న ఆస్తులలో ఏ నాయకుని ఫోటో లేకుండా రాజముద్ర ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు... ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రీ సర్వే సమస్యలు ఉన్నవాటిని సరిచేసే





విధంగా మరల రీ సర్వే చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే కల్లూరు మండలంలోని 5 గ్రామాలలో పూర్తయిన రీ సర్వే గ్రామాల్లో నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. జిల్లా అంతట 3 వేల 216 పాస్ పుస్తకాలను, తడకనపల్లె గ్రామంలో 1138 నూతన పాస్ పుస్తకాలను జనవరి 2 నుండి 9 వ తేది వరకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను జమ చేయడం జరిగిందన్నారు.. మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. అదే విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో భాగంగా అని రకాల పెన్షన్లను కూడా పెంచడం జరిగిందన్నారు.. మెగా డీఎస్సీ కింద టీచర్ల పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్తే, అంత మందికీ నిధులను జమ చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.. గతంలో దేశంలో పంచాయతీ రాజ్ శాఖ 25 వ స్థానంలో ఉండేదని, ప్రస్తుతం నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దేశంలో మూడో స్థానానికి తీసుకుని వచ్చారన్నారు... తడకనపల్లెలో ఉన్న చెరువును నీటితో నింపి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు.. ప్రతి నియోజకవర్గంలో పశువుల వసతి గృహం ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను అందచేశారు..అలాగే పొదుపు గ్రూప్ లకు స్త్రీ నిధి కింద మంజూరు అయిన రుణ పత్రాలను పొదుపు గ్రూప్ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, తడకనపల్లె సర్పంచ్ సహేరాబీ, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబీ, తదితరులు పాల్గొన్నారు..

# అజ్ఞానమే ప్రగతికి ప్రతిబంధకం

## తి.తి.దే డాక్టర్ మల్లు వేంకట రెడ్డి

## గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





మద్దికెర, జనవరి 2 (శ్రీచక్ర): అన్ని అరిష్టాలకు మూలం అజ్ఞానమేనని, అజ్ఞానాన్ని పారద్రోలాలంటే విజ్ఞాన కేంద్రాలైన అమ్మ ఒడి, గుడి, బడి పవిత్రంగా ఉండాలని, నిరంతర చైతన్య దీపికలుగా వెలుగొందాలని, మన మహర్షులు అందించిన జ్ఞానాన్ని రాబోయే తరాలకు అందించాలని, అప్పుడే సమాజం ప్రగతి పథం వైపు పయనిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మద్దికేరలోని శ్రీ నగరేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులపాటు తెలుగు పండితులు బి రాజా జయచంద్రన్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, శ్రీ నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సుంకు రవీంద్రబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ముత్యాల రాజశేఖర్, ముఖ్య సలహాదారు సుంకు రాజేంద్రగుప్త, కోశాధికారి ఎన్.వేంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు మాకం వీరేశ్, ఎన్.కాశీ విశ్వనాథ్, ఎన్.మధుసూదన్, ఎం. సుదర్శన్, ఇ. కృష్ణ మోహన్, ఎం.కాశీ విశ్వనాథ్, మహిళా మండలి సభ్యులు ముత్యాల లక్ష్మి, ఇల్లూరి లక్ష్మి, శాంత లక్ష్మి, విజయలక్ష్మి, వసంత, చంద్రకళతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ధనుర్మాసంలో తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి ఉచితంగా ఇతటి గొప్ప కార్యక్రమాలు చేయడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో బయో రిసోర్స్ సెంటర్ల పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, జనవరి 02 (శ్రీచక్ర): సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో బయో రిసోర్స్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో సహజ వ్యవసాయం జాతీయ మిషన్ సహకారంతో ఏర్పాటు చేసిన బయో రిసోర్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం జాతీయ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో సహజ వ్యవసాయ విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా జీవామృతం, ఘనజీవామృతం, దశపర్ణి కషాయం వంటి సహజ ఎరువులను స్థానికంగా తయారు చేసి అందిస్తాయని తెలిపారు. సహజ వ్యవసాయం ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడకుండా ప్రకృతి సిద్ధమైన విధానాలను అవలంబించి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు దీర్ఘకాలిక లాభాలు చేకూర్చే విధంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ బయో రిసోర్స్ సెంటర్ ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందడుగు పడుతుందన్నారు. సహజ వ్యవసాయ విధానాలను అవలంబించి పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, తడకనపల్లె సర్పంచ్ సహేరాబి, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబి, తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, జనవరి 02 (శ్రీచక్ర): జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపీఐఐసీ జెడ్.ఎం, పరిశ్రమల శాఖ జీఎం లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంఓయు చేసుకున్న పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు. అదే విధంగా పీఎంఈజిపి కింద ఎక్కువ మందికి లబ్ది కలిగేలా దరఖాస్తులను బ్యాంకులకు పంపించి రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి, ఎల్డీఎం లను ఆదేశించారు.. ఎమ్ఎస్ఎంఈలకు సంబంధించి అవగాహన కల్పించి, ఎక్కువ మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం అశోక్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్రారావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఐలా చైర్మన్ రామకృష్ణా రెడ్డి , ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీవీ,

ఎమ్మిగనూరు,జనవరి, 2 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు మరియు బ్యాంక్ సిబ్బంది సమక్షంలో టౌన్ బ్యాంకుకు సంబంధించిన నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జైనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని, సభ్యులకు మెరుగైన సేవలు అందించడంలో జిల్లాలోనే ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ ముందుండటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కె. మిన్నప్ప, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంబి. మహేష్, బ్యాంక్ సీఈవో,డైరెక్టర్లు,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



శ్రీచక్ర

శనివారం జనవరి 03 2026

## ఓటర్ల జాబితా లో మార్పులు చేర్పులపై దృష్టి పెట్టాలి ఆర్డీఓ ఎం వి రమణ





జీలుగుమిల్లి జనవరి 02 (శ్రీ చక్ర)ఓటర్ల జాబితా లో మార్పులు చేర్పులపై దృష్టి పెట్టాలని ఆర్డీఓ ఎం వి రమణ బి ఎల్ ఓ లకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో నిర్వహించిన సమావేశం లో ఆర్డీఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితా లో తప్పులు లేకుండ సవరణ చేయాలని అన్నారు.2002 సంవత్సరం నుంచి ఉన్న ఓటర్ల జాబితాను పునః పరిశీలన చేసి 35 సంవత్సరాలు నిండిన ఓటర్ల వివరాలను యాప్ లో నమోదు చేయాలని సిబ్బంది కి ఆదేశించారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ ఉదయ్ భాస్కర్, ఎంపిడిఓ కె.వెంకటలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ సి హెచ్ కాంతమ్మ,మండలం లోని పలువురు బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు

## 37వ జాతీయ భద్రత మాస ఉత్సవాలు భాగంగా 30 రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు వెల్లడి



మార్కాపురం జనవరి 2 శ్రీ చక్రమార్కాపురం జార్జి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు, శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన అను నినాదంతో విద్యార్థి విద్యార్థినులకు రోడ్డు భద్రత గురించి ప్రమాదాల వాటి నివారణ అనే అంశంపై కాలేజీ విద్యార్థులకు మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి చందన ఆదేశాల మేరకు విద్యార్థులకు తప్పనిసరిగా ప్రమాదాలపై అవగాహన కల్పించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు అవగాహన కలిపిచ్చాడం జరిగింది, విద్యార్థులకు ముఖ్యంగా మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయరాదు, మద్యం సేవించి వాహనం అడగరాదు, మత్తు పదార్థాలు సేవించి వాహనం, డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి, రహదారి పైన వెళ్తున్నప్పుడు అధిక స్పీడ్ వెళ్లకుండా డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా మన కుటుంబాన్ని గుర్తు చేసుకోవాలి మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది, ట్రిపుల్ డ్రైవింగ్ చేయకూడదని, రోడ్డు దాటేటప్పుడు ఇరుపక్కల చూసుకొని రోడ్డు దాటాలి అని చెప్పడం జరిగింది

## భూపట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం



కోట : జనవరి 2 (శ్రీ చక్ర):కోట మండలం ఎన్ పి కొత్తపాలెం పంచాయతీ లోని ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ కూటమి ప్రభుత్వ పరిపాలన భాగంలో శుక్రవారం తహసీల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో రైతులకు భూ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. పంచాయతీలోని గ్రామాలకు మొత్తం కొత్తగా 173 మంది అర్హులకు గాను నోషనల్ ఖాతా,చనిపోయిన,తదితర వాటి క్రింద తీసివేయగా మిగతా 126 పాసుపుస్తకాలును తహసీల్దార్ కే.జె జే రావు,పెన్నక్క చెరువు నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి చేతులుమీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు,ఎంపీటీసీ నారాయణ, శంకర్ రెడ్డి,హరి ప్రసాద్ రెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కర్లపూడి.రాంబాబు

కోట :జనవరి 2 (శ్రీచక్ర): గూడూరు ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కోట మండలం కర్లపూడి పంచాయతీకి చెందిన టిడిపి యువ నాయకులు కర్లపూడి. రాంబాబు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కర్లపూడి పంచాయతీ టీడీపీ యువ నాయకులు కర్లపూడి.రాంబాబు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు. దళిత ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ ని నమ్ముకున్న గూడూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవారని తెలిపారు.



## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



కోట : జనవరి 2 (శ్రీ చక్ర):కోట మండలం చెందోడు గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం పరిశుభ్రత క్రింద, విద్యానగర్,చెందోడు గ్రామాలలో వీధులను శుభ్రపరచుట,మురుగు కాలువలను శుభ్రపరిచే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం చందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు దుస్తులు పంపిణీ చేశారు.స్వర్గీయ, విద్యాప్రదాత, ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి ల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఎంవీ.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెందోడు పంచాయతీ టీడీపీ నాయకులు బందెల.రఘు నాథ్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ లు పాల్గొని వారి చేతుల మీదగా చెందోడు పంచాయతీలో పనిచేసే పంచాయతీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ముందుగా వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. జనవరి 4 ఆదివారం ఎం.వి.రావు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని పంచాయతీ మహిళలందరూ ఈ పోటీలలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని ముప్పవరపు లీలా.మోహన్ కృష్ణ కోరారు.అనంతరం పంచాయితీలో పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారికి అవసరమైన దుస్తులను ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు అందజేయగా వాటిని కార్మికులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.వి రావు, ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి,రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్ జి.మృదుల,గూడలి తెలుగుదేశం పార్టీ నాయకులు బూచి సుబ్రమణ్యం,ఏ.రాంబాబు,కే.ధనుంజయ పారిశుద్ధ్య కార్మికులు,స్థానిక ప్రజలు ఉన్నారు.

## తమది రైతు సంక్షేమ ప్రభుత్వం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### అన్నదాతలకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



వరదయ్యపాలెం జనవరి 2(శ్రీ చక్ర)పాల్గొన్న ఆర్డీఓ భాను ప్రకాష్, జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ మన డబ్బులు - మన లెక్కలు అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యేగౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.శుక్రవార ఉదయం నారాయణవనం తహశీల్దారు కార్యాలయంలో అన్నదాతలకు ప్రభుత్వం అందించే నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రీ సర్వే ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో భూములను సర్వే చేసి రైతులకు శాశ్వత పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తుందన్నారు .అలాగే సబ్సిడీ విత్తనాలు, గిట్టుబాటు ధరలకు రైతుల నాయకులు నుండి పంట కొనుగోలు, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలతో రైతులను ఆదుకుంటుందన్నారు.అనంతరం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు.మనడబ్బులు -మన లెక్కలు ద్వారా మహిళా సంఘాలకు అవగాహన వెలుగు ఆధ్వర్యంలో తలపెట్టిన మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అవగాహన కల్పించారు.ప్రతి మహిళ తమ సంఘం ద్వారా దాచుకున్న డబ్బులు, తీసుకున్న రుణాలు, వాటికి అయిన వడ్డీ మొత్తం వంటి వివరాలను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలన్నారు.ఏమైనా సందేహం కలిగితే అందుబాటులో ఉన్న సంఘమిత్ర, సీసీ, ఏపీఎం లను సంప్రదించి నివృతి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం ఆర్డీఓ భాను ప్రకాష్ జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, ఏపీఎం, ఎంపిడిఓ, తహసీల్దార్ లతో కలిసి అవగాహన ర్యాలీ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భాను ప్రకాష్, నారాయణవనం మండల తహసిల్దార్ రోజా రాణి, ఎంపీడీవో అరుణ ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పలువురు నేతలకు శుభాకాంక్షలు తెలిపిన సొసైటీ అధ్యక్షులు: బొండా





కాజులూరు, జనవరి 2( శ్రీచక్ర)కాజులూరు మండలం కోలంక సొసైటీ చైర్ పర్సన్ బొండ వెంకట నరసింహనాయుడు పలువురు కూటమి శ్రేణులతో కలిసి పలువురు ప్రజాప్రతినిధులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈమేరకువీరుఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని జనసేన పార్టీ కాజులూరు మండల అధ్యక్షుడు బొండా వెంకన్న , కోలంక సొసైటీ చైర్పర్సన్ బొండా వెంకట నరసింహ నాయుడు లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వసంశెట్టి సుభాష్ , రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ,గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ , వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తదితర కూటమి నేతలనుకలిసి శాలువా కప్పి, బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## తాహాశిల్దార్ కే.జె జె రావు ను కలిసిన పల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి



కోట : జనవరి 2 (శ్రీ చక్ర):కోట మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ కటారి.జె జె రావును గూడలి పంచాయతీకి చెందిన సీనియర్ టిడిపి నాయకులు పల్లె మల్లు.వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,స్వీట్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కోట మండల ప్రజలకు తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలను అందించడం సంతోషదాయకంగా ఉందన్నారు.

## మద్దాలి లో రీ సర్వే పనులు ప్రారంభం



కోట : జనవరి 2 (శ్రీ చక్ర):కోట మండలంలోని గూడలి,మద్దాలి, రుద్రవరం,చెందోడు,సిద్ధవరం గ్రామాల్లో కోట తాహాసిల్దార్ కటారి. జె జె రావు ఆధ్వర్యంలో రీ సర్వే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా శుక్రవారం మద్దాలి,మద్దాలి కండ్రిగ గ్రామాల్లో రీ సర్వే సర్వే పనులు కొనసాగాయి.ఇంతకుముందు రుద్రవరం గ్రామంలో రీ సర్వే లో భాగంగా తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు భూమి పూజ చేపట్టడం తెలిసిందే.ఈ నేపథ్యంలో తాహాసిల్దార్ కే.జె జె రావు విలేఖరులతో మాట్లాడుతూ రీ సర్వే పనుల నేపథ్యంలో సకాలంలో రైతులందరూ సహకరించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్వేయర్ సుబ్బరాయుడు,మండల సర్వేయర్ గోపిరెడ్డి,పలు గ్రామాల సర్వేయర్లు సుబ్రహ్మణ్యం,రైతులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ





జీలుగుమిల్లి జనవరి 2 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని పి అంకంపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు అందిస్తున్న పాస్ పుస్తకం రాజముద్ర తో పాటు అధికారికంగా ముద్రిరించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందజేయడంతోపాటు. ఈ పాస్ పుస్తకాల ద్వారా రైతులకు ఎంతో లబ్ధి పొందటంతో పాటు తద్వారా బ్యాంకులలో రుణాలు పొందుటకు. రైతు భరోసా పథకం తో ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని అన్నారు. రైతు కూలీ సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డం మనుగు రవికుమార్. పసుపులేటి రాము .సరిపల్లి సత్యనారాయణ రాజు. నాలి శ్రీను .తహసిల్దార్ ఉదయ్ కుమార్. గూడేల్లి లక్ష్మీనారాయణ .కూ టమి నాయకులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## తహాశీల్దార్ ఆధ్వర్యంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ.



కాజులూరు, జనవరి 2( శ్రీచక్ర)కాజులూరు మండలపరిదిలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈమేరకు శుక్రవారం ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగన్నాధగిరి, పెనుమల్ల, ఆండ్రంగి గ్రామాల్లో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టి. డి. పి అధ్యక్షులు చవ్వకుల నారాయణ మూర్తి, జగన్నాధగిరి ఎంపిటిసి కొప్పన లక్ష్మి,, కూటమి నాయకులు యాళ్ల సత్తిబాబు, నల్లా వసంత హరిణి, కొటికలపూడి లక్ష్మి నారాయణ, పెనుమల్ల డిసి అధ్యక్షులు పేపకాయల బాబ్జి, వనుం వీరబ్రహ్మం, రెడ్డి శేషారావు హాజరుకాగా కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ ఆధ్వర్యంలో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, శ్రీనివాస్ వేగేశ్వరరావు , విఆర్వోలు ఎం.ఈశ్వరరావు,బి.పట్టాభి, ఆయా గ్రామాల రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం ఘోరమైన చర్య వైఎస్సార్ సిపి మాజీ ఎం పి భరత్ రామ్.



రామచంద్రపురం, జనవరి 2( శ్రీచక్ర)ద్రాక్షారామంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన ఘటన హేయమైన చర్య అని రాజమండ్రి మాజి ఎం పి మార్గాని భారత్ రామ్ ఖండించారు. ఈమేరకు శుక్రవారం ద్రాక్షారామ గ్రామంలో ఉన్న పంచారామక్షేత్రాలలో ఒకటైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ కపిలేశ్వర ఘట్టంలో చోటుచేసుకున్న శివలింగ ధ్వంసం ఘటనపై స్పందిస్తూ, వైఎస్ఆర్సిపి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ , రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ తో కలిసి ఆలయానికి చేరుకొని ముందుగా భీమేశ్వర స్వామిని దర్శించుకుని, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేల సంవత్సరాల చరిత్ర, హిందువుల విశ్వాసం, ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న కపిలేశ్వర స్వామి శివలింగాన్ని ధ్వంసం చేయడం అత్యంత ఘోరమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. కనీసం ఒక చిన్న పురాతన ఇటుకను కదిలిస్తేనే ఆర్కియాలజీ శాఖ పెద్ద నేరంగా పరిగణించే పరిస్థితిలో, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన శివలింగం ధ్వంసం అయినా ఆర్కియాలజీ శాఖ ఏమాత్రం స్పందించకపోవడం దారుణమని ప్రశ్నించారు. శివలింగం ధ్వంసం జరిగిన తరువాత, ఆగమశాస్త్ర నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించి, సాయంత్రంలో గానే మరో శివలింగాన్ని తెచ్చి, పగుళ్లను సిమెంటుతో కప్పి యథావిధిగా పూజలు కొనసాగిస్తున్నామని చెప్పడం అనేది హిందువుల నమ్మకాలను అవమాన పరచడమేనని మండిపడ్డారు. ఇది నిజాన్ని దాచిపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఎండోమెంట్స్ శాఖ మంత్రి స్వయంగా ఘటన స్థలానికి వచ్చి, జరిగిన విషయాలను పరిశీలించి, ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని భారత్ రామ్ కోరారు. ఈ ఘటనతో హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఈసందర్భంగా స్పష్టం చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన శా ప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి





జీలుగుమిల్లి జనవరి 2 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఏడు మండలాల యువకులకు మెగా క్రికెట్ టోర్నమెంట్ ను శా ఫ్ డైరెక్టర్ జగదీశ్వరి నిర్వాసితుల కాలనీ చీడూరు గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వరి మాట్లాడుతూ టోర్నమెంట్ ద్వారా యువకులకు క్రీడా స్ఫూర్తితో పాటు మానసిక ఒత్తిడికి గురికాకుండా చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువకులలో క్రీడా స్ఫూర్తినీ నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని కూటమి ప్రభుత్వం క్రీడల పట్ల ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ టోర్నమెంట్లో ప్రథమ. ద్వితీయ. తృతీయ విజయం సాధించిన జట్లకు తగిన పారితోషకం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ఏపీలో కొత్తగా నాలుగు విద్యుత్ ప్లాంట్లు

నెల్లూరు జనవరి 2, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యకు చెక్ పెట్టేస్తోంది! రాష్ట్రంలో కొత్తగా నాలుగు చోట్ల చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రానున్నాయి. విశాఖ, గుంటూరు తర్వాత ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ ప్లాంట్లు కొలువుదీరనున్నాయి. దీనితో పర్యావరణానికి మేలుతో పాటు, విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై డిస్కంల అధికారులు, ప్లాంట్ల నిర్వాహకులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొత్తగా ఏర్పాటుచేస్తున్న నాలుగు ఘన వ్యర్థాల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నుంచి వచ్చే కరెంటును డిస్కంలు కొనుగోలు చేస్తాయి. దీనివల్ల రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా పెరుగుతుంది. ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులలో ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో కొత్త ప్లాంట్లు రానున్నాయి. ఈ ప్లాంట్లు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఈ కొత్త ప్లాంట్లు పూర్తయితే, రాష్ట్రంలో రోజుకు 7వేల టన్నుల ఘన వ్యర్థాలను విద్యుత్తుగా మార్చవచ్చు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం అనేది ఒక ఆధునిక పద్ధతి. దీనివల్ల చెత్తను పారవేయడం సులభం అవుతుంది. అలాగే, కరెంటు కూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రక్రియలో, వ్యర్థాలను కాల్చి లేదా ఇతర పద్ధతుల ద్వారా వేడి చేసి, ఆ వేడితో టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 'వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చవచ్చు' అన్నారు మంత్రి నారాయణఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం.. డిస్కంలు, ప్లాంట్ల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి' అన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న నాలుగు కొత్త ప్లాంట్లకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి వచ్చే 7,500 టన్నుల వ్యర్థాలలో 7,000 టన్నులు ఈ ప్లాంట్లకు వెళ్తాయన్నారు. మిగిలిన 500 టన్నుల వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ల నిర్మాణం వచ్చే రెండేళ్లలో పూర్తవుతుందని.. మార్కెట్ వ్యర్థాల నిర్వహణకు ఏడు ప్లాంట్లు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో మూడు ఈ-వేస్ట్ ప్లాంట్లు, మరో మూడుచోట్ల చికెన్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కొత్త విద్యుత్ ప్లాంట్లు వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ ప్లాంట్లు పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరడంతో పాటు, వ్యర్థాల నిర్వహణ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ఈ-వేస్ట్ ప్లాంట్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడానికి ఉపయోగపడతాయి. చికెన్ వేస్ట్ ప్లాంట్లు మాంసం వ్యర్థాలను ఉపయోగించుకుంటాయి. ఈ విధంగా, రాష్ట్రం వ్యర్థాల నిర్వహణలో ఒక ముందడుగు వేస్తోంది.

# అడ్డంగా బుక్కైన ఎమ్మెల్యే

తిరుపతి జనవరి 2, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రాజకీయాల్లో కలకలం రేపిన జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఏడాది కాలంగా మిస్టరీగా, రాజకీయ ఆరోపణల నడుమ సాగుతున్న ఈ కేసు విచారణలో చెన్నై పోలీసులు దూకుడు పెంచారు. ఈ హత్యతో సంబంధం ఉందన్న అనుమానాలు, మృతుడి వీడియో వాంగ్మూలం ఆధారంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని విచారించేందుకు చెన్నై పోలీసులు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే జరిగితే జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం ఖాయంగా కనిపిస్తోంది. ఈ కేసులో ప్రాథమికంగా జనసేన మాజీ ఇన్‌ఛార్జి కోట వినుత, ఆమె భర్త కోట చంద్రబాబులను నిందితులుగా భావించినప్పటికీ, మృతుడు రాయుడు చనిపోవడానికి ముందు చిత్రీకరించిన ఒక వీడియో ఇప్పుడు విచారణను మరో మలుపు తిప్పింది. సుమారు 19.42 నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో రాయుడు సంచలన విషయాలను వెల్లడించారు. తనను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రలోభపెట్టారని, తన అనుచరుడు సుజిత్‌రెడ్డి ద్వారా సంప్రదింపులు జరిపారని రాయుడు ఆ వీడియోలో పేర్కొన్నట్లు సమాచారం. ముఖ్యంగా కోట దంపతులను రోడ్డు ప్రమాదంలో అంతమొందించాలని తనపై ఒత్తిడి తెచ్చినట్లు రాయుడు చెప్పడం గమనార్హం. ఈ వీడియోనే ఇప్పుడు ఎమ్మెల్యే మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది. గతంలో ఈ కేసులో అరెస్టయిన కోట వినుత, చంద్రబాబులు మొదటి నుంచి తాము నిర్దోషులమని వాదిస్తూనే ఉన్నారు. రాయుడు హత్యలో తమ ప్రమేయం లేదని, ఇదంతా రాజకీయ కుట్రలో భాగంగా తమను ఇరికించే ప్రయత్నమని వారు ఆరోపించారు. దీని వెనుక ఎమ్మెల్యే బొజ్జల హస్తం ఉందన్నది వారి ప్రధాన ఆరోపణ. ఇప్పుడు రాయుడి వీడియో బయటకు రావడం, అందులో బొజ్జల పేరు ప్రస్తావనకు రావడంతో కోట దంపతుల వాదనకు బలం చేకూరుతోంది. ఈ నేపథ్యంలోనే కోట దంపతుల వాంగ్మూలాన్ని, రాయుడి వీడియోను సాంకేతిక ఆధారంగా తీసుకుని చెన్నై పోలీసులు ఎమ్మెల్యేను విచారించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు గతేడాది జులై 7న అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. జులై 7న అదృశ్యమైన రాయుడి మృతదేహం మరుసటి రోజు చెన్నైలోని కూవం నదిలో తేలింది. అప్పట్లో ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేసు నమోదు చేసిన చెన్నై పోలీసులు దర్యాప్తు చేపట్టి కోట వినుత దంపతులతో పాటు వారి అనుచరులు గోపి, కారు డ్రైవర్ షేక్ దాసన్, శివకుమార్‌లను అరెస్టు చేశారు. అయితే, ఇది కేవలం వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన హత్య కాదని, దీని వెనుక పెద్ద రాజకీయ హస్తం ఉందన్న అనుమానాలు అప్పట్లోనే వ్యక్తమయ్యాయి. ఈ కేసులో ఇటీవల జనసేనకే చెందిన పేట చంద్రశేఖర్‌ను పోలీసులు విచారించారు. ఆయన నుంచి సేకరించిన సమాచారం, రాయుడి వీడియో, కోట దంపతుల ఆరోపణలన్నింటినీ క్రోడీకరించుకున్న చెన్నై పోలీసులు.. తదుపరి చర్యగా ఎమ్మెల్యే బొజ్జలకు సమన్లు జారీ చేసే అవకాశం ఉంది. అయితే, బొజ్జల సుధీర్‌రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను గతంలోనే ఖండించారు. రాయుడి హత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ, సాక్ష్యాధారాలు వేరేలా ఉండటంతో పోలీసుల చర్య ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది. ఒక కార్యకర్త హత్య కేసులో ఏకంగా సిట్టింగ్ ఎమ్మెల్యే విచారణకు హాజరు కావాల్సి రావడం రాజకీయంగా ఆయనకు ఇబ్బందికర పరిణామమే. ఒకవేళ రాయుడు వీడియోలో పేర్కొన్నట్లుగా.. కోట దంపతుల హత్యకు కుట్ర జరిగిందని రుజువైతే, ఈ కేసు రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనం సృష్టిస్తుంది. ఇది కేవలం హత్య కేసుగానే కాకుండా, రాజకీయ ప్రత్యర్థులను అంతమొందించేందుకు జరిగిన కుట్రగా మారే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో చెన్నై పోలీసుల విచారణలో ఇంకెన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయో వేచి చూడాలి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క మిత్రుడికి ధన్యవాదాలు తెలిపినమాజీ ఎమ్మెల్యే మరియు వైసిపి నెల్లూరు జిల్లా పరిశీలకులు జంకె వెంకటరెడ్డి

మార్కాపురం జనవరి 2 శ్రీ చక్రమార్కాపురం జంకె రామిరెడ్డి తనయుడైన నామీద మరియు నా కుటుంబం మీద మీరు చూపిన వెలకట్టలేని అభిమానం మార్కాపురం నియోజకవర్గం మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి మా స్వగృహానికి విచ్చేసి అలాగే వివిధ మాధ్యమాల ద్వారా నాకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసిననాయకులకు. కార్యకర్తలకు. అభిమానులకు. అధికారులకు. ప్రతి ఒక్కరికీ పేరు పేరున నా కృతజ్ఞతలు తెలియజేస్తూ. ఈ 2026 మీకు మీ కుటుంబ సభ్యులకు ఆయురరోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ..



మీజంకె వెంకటరెడ్డి మాజీ ఏపీఐఐసీ చైర్మన్ మార్కా పురం మాజీశాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ మాజీ అధ్యక్షులు నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు

## ఈ నెల 7 న వెలిగొండ ప్రాజెక్ట్ ను సందర్శించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. పర్యటనను విజయవంతం చేయాలి

### బీజేపీ మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి పిలుపు.



మార్కాపురం జనవరి 2 శ్రీ చక్రమార్కాపురంజిల్లాకువరప్రదాయినిగా నిలిచిన వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 7న మార్కాపురం జిల్లాకు వస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను ప్రజలంతా కలిసికట్టుగా విజయవంతం చేయాలని కోరారు. దశాబ్దాలుగా ప్రజల కలగా నిలిచిన మార్కాపురం జిల్లా ఏర్పాటును సాకారం చేసిన విజనరీ నాయకుడు, అభివృద్ధి నిర్మాత చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలని ప్రజలను కోరారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు దాదాపుగా పూర్తయ్యాయని, నిర్వాసితులకు కేటాయించిన ప్రాంతాల్లో ఇంటి పట్టాలు, పునరావాస?పునర్నిర్మాణ (ఖీడఖీ) ప్యాకేజీ అందజేస్తే ప్రాజెక్టు పూర్తి అయినట్టేనని ఆయన తెలిపారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు తొలిసారిగా శంకుస్థాపన చేసిన నాయకుడు కూడా చంద్రబాబేనని డాక్టర్ ఏలూరి గుర్తు చేశారు. త్వరలోనే ఆయన చేతుల మీదుగానే ఈ ప్రాజెక్టు జాతికి అంకితం చేయబడుతుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. వెలిగొండ పూర్తయితే మార్కాపురం జిల్లా సస్యశ్యామలంగా మారి, రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికే మార్కాపురాన్ని జిల్లాగా రూపొందించిన చంద్రబాబు, వెలిగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలో పెద్దఎత్తున కేంద్ర విద్యాసంస్థలు, పరిశ్రమలు ఏర్పడి, మార్కాపురం జిల్లా ఘననీయమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సమగ్ర అభివృద్ధికి వెలిగొండ ప్రాజెక్టు కీలకమని, అందుకే ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# కనిపించని పవన్ మార్క్..



విజయవాడ, జనవరి 2,ఏపీలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. జనవరి నాటికి దాదాపు 19 నెలలు పూర్తవుతాయి. ప్రజలు ఇచ్చిన ఐదేళ్ల అధికార కాలంలో మూడో వంతు కాలం గడిచిపోతుండటంతో, ప్రభుత్వ పనితీరుపై సహజంగానే చర్చలు మొదలయ్యాయి. ప్రభుత్వ పనితీరు ఒక వైపు అయితే, కూటమిలో భాగస్వాములైన జనసేన, బీజేపీ పాత్ర మరో ముఖ్య అంశంగా మారింది. కూటమిలో పెద్దన్న పాత్రను టీడీపీ సమర్థంగా నిర్వహిస్తోందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి నాయకుడిగా ఉన్నందున, పాలనలో టీడీపీ మాటే ఎక్కువగా నడుస్తోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. పేరు మాత్రం కూటమి ప్రభుత్వం అయినా, వాస్తవంగా నిర్ణయాలన్నీ టీడీపీ నుంచే వస్తున్నాయన్న భావన ప్రజల్లో ఉంది. పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాత్రపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. 2024 ఎన్నికల ముందు ఆయన రాజకీయ ప్రస్థానం చాలా ఉత్సాహాన్ని కలిగించింది. అయితే ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఆయన ప్రభావం ఎంత వరకు కనిపిస్తోంది అన్నది ప్రశ్నగా మారింది. డిప్యూటీ సీఎం హోదాతో పాటు కీలక శాఖలు ఆయన వద్ద ఉన్నప్పటికీ, విధానపరమైన నిర్ణయాల్లో ఆయన ముద్ర స్పష్టంగా కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రోటోకాల్ పరంగా చూస్తే పవన్‌కు ముఖ్యమంత్రి స్థాయి గౌరవం ఉంది. చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం తర్వాత ఆయన ఫొటో దర్శనమిస్తోంది. అధికార పరంగా ఎలాంటి లోటు లేకపోయినా, ఆ అధికారాన్ని వినియోగించి తన ఆలోచనలను ఎంతవరకు అమలు చేయగలుగుతున్నారన్నదే అసలు చర్చ. "సీజ్ ది షిప్" వంటి వ్యాఖ్యలు వార్తల్లో నిలిచినా, వాటి ఫలితాలు ప్రజలకు స్పష్టంగా కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

## ట్రైబల్ హాస్టల్ నందు కేకును పంపిణీ చేసిన మానవతా సేవా సంస్థ సభ్యులు35 కిలోల కేకును అందజేసిన కనకదుర్గ స్వీట్ యాజమాన్యం

మార్కాపురం జనవరి 2 శ్రీ చక్రమార్కాపురం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కనకదుర్గ స్వీట్స్ ప్రొప్రైటర్ గుమ్మ కాశయ్య సహకారంతోటి నాగులవరం రోడ్లో గల ట్రైబల్ హాస్టల్లో నందు 35 కిలోల కేకును బాల బాలికలకుపంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అన్నా రాము, జిల్లా మెడికల్



డైరెక్టర్ గంగిశెట్టి కిరణ్ కంచర్ల చెన్నకృష్ణ , కలవభాస్కర్, వార్డెన్ నాగమల్లేశ్వరి మరియు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# ఆ అనారోగ్య సమస్యలుంటే యాలుకలు తినకూడదు.. డేంజర్!!



వంటల్లో సువాసన కోసం ఉపయోగించే మసాలా దినుసులలో యాలుకలు ఒకటి. పోషకాలు సమృద్ధిగా ఉండే యాలుకలు మంచి ఫ్లేవర్ ఇవ్వడంతో పాటుగా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాలుకలు మౌత్ ఫ్రెషనర్ గా కూడా ఉపయోగపడతాయి. యాలుకలలో ఉన్న బోలెడన్ని ఔషధ గుణాలు మన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదపడతాయి. అంతేకాదు క్యాన్సర్ వంటి సమస్యలు రాకుండా కాపాడతాయి. యాలుకలు డిప్రెషన్ ను తగ్గిస్తాయి.పాలలో చిటికెడు యాలకుల పొడి వేసుకుని తాగితే మెటబాలిజం కూడా మెరుగుపడుతుంది. బీపీ, షుగర్ వ్యాధులను కంట్రోల్ చేసే గొప్ప గుణాలు యాలుకలకు ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలు ఉన్న యాలుకలు శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే యాలుకలు కొంతమందికి అస్సలు మంచిది కాదని చెబుతున్నారు. కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు యాలకులను అసలు తీసుకోకూడదని చెబుతున్నారు.యాలుకలు తీసుకోకుండా జాగ్రత్త పడవలసిన వారు ఎవరు? ఏ అనారోగ్య సమస్యలు ఉన్నవారు యాలుకలు తీసుకోకూడదు? వంటి అంశాలను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం గర్భధారణ సమయంలో అధిక మొత్తంలో యాలకులు తీసుకోవడం మంచిది కాదు. గర్భిణీ స్త్రీలు యాలుకలు తినే అలవాటు ఉంటే కచ్చితంగా ఒకసారి వైద్యున్ని సంప్రదించాలి.అంతేకాదు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు యాలుకలను అస్సలు తీసుకోకూడదు ఒకవేళ అలాంటి వారు ఎవరైనా యాలకులను తీసుకుంటే వారికి శ్వాసకోశ సమస్యలు మరింత రెట్టింపు అవుతాయి. ఇక అలర్జీలతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. యాలుకలు అలర్జీలను మరింత పెంచి అనవసరపు ఇబ్బందులను కలిగిస్తాయి.దగ్గు సమస్యతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. అంతేకాదు బాగా వికారంగా అనిపించినప్పుడు కూడా యాలుకలు తీసుకోకూడదు. అలాంటి సమయంలో యాలుకలు తీసుకుంటే ఇబ్బంది ఎదురవుతుందని, వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే ఈ ఐదు సమస్యలు ఉన్నవారు యాలుకలకు దూరంగా ఉండడం మంచిది.

# వీటిని నూనెలో వేసి రాయండి.. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది!



అమ్మాయిలైనా, అబ్బాయిలైనా అందరూ జుట్టు విషయంలో మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే చాలామంది జుట్టు విషయంలో ఖరీదైన చికిత్సలు కూడా తీసుకుంటుంటారు. కానీ కరివేపాకు, మందార ఆకులు, వేప ఆకులతో కలిపిన నూనెను వాడితే అద్భుత ప్రయోజనాలున్నాయి. వీటికి గోరింటాకు ఆకులను కూడా కలిపితే జుట్టు బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇవి సహజ పద్ధతిలో జుట్టును పెంచుతాయి కాబట్టి వెంటనే ప్రయోజనాలు కనపడవు.. కాస్తంత ఓర్పు ఉండాలి.. ఎక్కువ కాలం ఉపయోగించాలి.. అప్పుడే మంచి ఫలితాలను అందుకుంటారు.పార్లర్లలో చేసే చికిత్సలకు దూరంగా ఉండాలి. వాటిల్లో కెమికల్స్ ఉంటాయి. కరివేపాకును మెత్తగా రుబ్బి పేస్ట్ లా చేయాలి. దాన్ని కొబ్బరినూనెలో వేసి మరిగించాలి. దాన్ని చల్లబరిచిన తర్వాత తలకు పట్టించాలి. నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఒక గంటసేపు అలా వదిలేసి తర్వాత తేలికపాటి షాంపూతో స్నానం చేయాలి. కరివేపాకుతో హెయిర్ మాస్క్ చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జుట్టు పెరుగుతుంది.మందార ఆకులను పేస్ట్ లా చేసి జుట్టుకు పట్టించాలి. దీనివల్ల వెంట్రుకలు మృదువుగా మారతాయి. మందార ఆకులను గోరింట ఆకులతో కలిపి రుబ్బుకోవాలి. వాటికి వేప ఆకులను కూడా జోడించాలి. తలలో దురదను దగ్గిస్తుంది. ఈ పేస్ట్ లో పెరుగు కూడా కలుపుకోవచ్చు. తలపై ఈ పేస్ట్ ను పూర్తిగా పట్టించి గంటసేపు అలా వదిలేయాలి. అనంతరం తలస్నానం తర్వాత జుట్టు ఆరిపోవడానికి ఎటువంటివి వాడొద్దు. తడి జుట్టు దానంతటదే ఆరిపోనివ్వాలి. హెయిర్ డ్రయ్యర్ ను అసలు వాడొద్దు. జుట్టు ఆరిపోయిన తర్వాత కావాలంటే నూనె రాసుకోవచ్చు.

## ఈ ఫుడ్స్ తింటే 32రకాల ప్రమాదకర వ్యాధులు; ప్రాణాంతకం..తాజా షాకింగ్ అధ్యయనం!!

మారుతున్న కాలంలో పరుగుల ప్రపంచంలో చాలామంది అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ కు అలవాటు పడుతున్నారు. అయితే ఇది డేంజర్ అని, ఇటువంటి ఆహారాలు తినడం వల్ల అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, ఇంకా చెప్పాలంటే ప్రాణాలకే ప్రమాదం వస్తుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. తాజాగా ఓ అధ్యయనం ద్వారా శాస్త్రవేత్తలు వెల్లడించారు. అల్ట్రా ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తినడం వల్ల ఏకంగా 32 రకాల ప్రమాదకర వ్యాధులు వస్తాయని వారు చెప్తున్నారు. ఆస్ట్రేలియా, అమెరికా, ఫ్రాన్స్, ఐర్లాండ్ దేశాలకు చెందిన పరిశోధకులు చేసిన కొత్త అధ్యయనంలో అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం వల్ల మానసిక, శ్వాసకోశ , హృదయ, జీర్ణకోశ సమస్యలు వస్తాయని, మొత్తం 32 ప్రమాద కర వ్యాధులు వస్తాయని బ్రిటీష్ జర్నల్ లో వారు పేర్కొన్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ వీటి వల్ల మరణాలు సంభవించిన కేసులు కూడా ఉన్నాయని, సీరియస్ గా తీసుకోవాలని వారు చెప్పారు. అల్ట్రా ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తినడం వల్ల గుండె సంబంధిత జబ్బులు పెరిగి, అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఊపిరితిత్తులను శుభ్రం చేసే ఆహారాలు.. తప్పక తినండి!!

చాలామంది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు ఊపిరితిత్తులను శుభ్రపరుచుకోవాలి అంటే కొన్ని రకాల పదార్థాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసినట్టే, కొన్ని రకాల ఇంట్లో ఉపయోగించే ఆయుర్వేద పదార్థాలు కూడా మేలు చేస్తాయి. ఊపిరితిత్తులను శుభ్రపరిచే ఆహారాలలో తేనె చాలా ముఖ్యమైనది. తేనే ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతాయి. అందుకే ప్రతిరోజు ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం ఒక స్పూన్ తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటే మంచిది. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ అంతేకాదు పసుపు కూడా ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తులను శుభ్రం చేసే క్రమంలో పచ్చి పసుపును వాడడం ఎంతో మంచిది అని చెబుతున్నారు. పచ్చి పసుపు కొమ్మును నమిలి తినినా, లేక పచ్చి పసుపును దంచి పాలల్లో కలుపుకొని తాగినా మంచి ఫలితం ఉంటుంది. దీనివల్ల ఊపిరితితులు శుభ్రపడతాయి అని చెబుతున్నారు. ఇక పచ్చి పసుపును వారానికి మూడు నాలుగు సార్లు తింటే సరిపోతుందని, ఇది శ్వాసకోశ సంబంధమైన సమస్యలను తగ్గించడానికి సహజంగా పనిచేసే నివారిణి అని చెబుతున్నారు. అంతేకాదు పసుపు రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుందని చెబుతున్నారు. ఊపిరితిత్తులను



శుభ్రం చేసుకోవాలనుకునే వారు ప్రతిరోజు ఒక చిన్న అల్లం ముక్కను ఏదో ఒక రూపంలో తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. అల్లం టీ తాగినా, ఏదైనా సలాడ్లలో అల్లం ను ఉపయోగించినా, మరే రకంగా అయినా నిత్యం అల్లం తీసుకున్నా అల్లం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అల్లం కూడా మన ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తుల అనారోగ్యంతో బాధపడేవారు, ఇన్ఫెక్షన్లతో సతమతమయ్యేవారు ఈ నేచురల్ రెమెడీస్ ను ట్రై చేసి ఊపిరితిత్తులను శుభ్రంగా ఉంచుకోవచ్చు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.. నమ్మండి!!



ఎప్పుడూ ఇంటెడు చాకిరితో అలసిపోయే మహిళలకు తమ ఆరోగ్యం విషయంలో విపరీతమైన నిర్లక్ష్యం ఉంటుంది. ఏ అనారోగ్య సమస్య వచ్చినా ఒక టాబ్లెట్ వేసుకుని తగ్గిపోతుందిలే అనే ధోరణి మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. ఇంట్లో కుటుంబసభ్యుల అవసరాలు తీర్చే మహిళలు, భర్త అవసరాలు తీరుస్తూ, పిల్లలను తీర్చిదిద్దుతూ పెంచే మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ ఆరోగ్యంగా ఉంటుంది అన్న విషయాన్ని మహిళలు ముందుగా గుర్తించాలి. ఉద్యోగాలు చేసే మహిళలు సైతం ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం మంచిది కాదు. ముఖ్యంగా మహిళల్లో పోషకాహార లోపం ఉంటుంది. దీనివల్ల మహిళలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి మహిళలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలి. అంతేకాదు మహిళలు పిల్లల్ని కనటం వంటి పునరుత్పత్తి కారకాలతో కూడా శక్తి హీనులుగా మారుతున్నారు. మహిళలలో విటమిన్ డీ3 లోపం కూడా ఎక్కువగా ఉంటుంది. అయితే వారిలో ఎముకల పుష్టి కోసం, 35 సంవత్సరాల వయసు నుండే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ంఖ అఖూ ఉద్యోగులకు షాకిచ్చిన ంఖ పోలీసులు మహిళలలో ప్రతీనెలా రుతు చక్రం కారణంగా కూడా రక్త హీనత ఏర్పడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుతుంది. ఐరన్ లోపం వస్తుంది. కాబట్టి మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇక ఉద్యోగంతో పాటు ఇంటిని మెయింటైన్ చేస్తున్న మహిళలలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మహిళలు మానసికఆరోగ్యం కోసం కూడా తగిన ప్రయత్నాలు చెయ్యాలి. మానసిక ఆరోగ్యం కోసం యోగా చెయ్యటం మంచిది. ఇక మహిళలు ప్రతీరోజూ వ్యాయామం చెయ్యటం మంచిది. శారీరక ఆరోగ్యం కాపాడుకుంటేనే మానసికంగానూ బలంగా ఉంటారు. కాబట్టి శారీరక ఆరోగ్యంపై ముందు ప్రధానంగా దృష్టి సారించాలి. ఇంట్లో ఎంత పని ఒత్తిడి ఉన్నా మహిళలు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కనీసం ఆరు నెలలకు ఒకసారైనా జనరల్ చెకప్ చేయించుకోవాలి. ాఎవబతిబిఎ: ఆందోళనకరంగా చిన్నారులలో ఊబకాయం: కారణాలేంటి, నివారణా చర్యలేంటి? ఖచ్చితంగా తెలుసుకోండి!! ఇటీవల కాలంలో మహిళలలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న కారణంగా మహిళలు క్యాన్సర్ పై అవగాహనతో పాటు ప్రతీ ఆరు నెలలకు ఒకసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇలా మహిళలు తమ ఆరోగ్యాన్ని ముందు కాపాడుకుంటే కుటుంబాన్ని కాపాడగలుగుతారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటె సమాజం ఆరోగ్యకర సమాజంగా మారుతుంది. కాబట్టి మహిళలూ మీ ఆరోగ్యం విషయంలో మీదే బాధ్యత.

# హాట్ వాటర్, కూల్ వాటర్.. మీ ఆరోగ్యానికి ఏ నీరు తాగితే మంచిది!!

మానవ జీవనానికి ఆధారం నీళ్లు. మనిషి నీళ్లు తాగకుంటే బ్రతకడం కష్టం. నీరు మన ఆరోగ్యాన్ని కాపాడడానికి, విధులు సక్రమంగా జరగడానికి కీలకపాత్ర పోషిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే గొప్పలక్షణం నీటికి ఉంది. మన శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. పోషకాల శోషణకు మద్దతుని ఇస్తుంది. శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను బయటకు పంపడానికి, మన శరీరంలోని అవయవాలు, కణజాలాలను ఆరోగ్యంగా ఉంచడానికి నీరు దోహదం చేస్తుంది.అయితే ఇక నీటిని తాగే విషయంలో కొంతమంది చల్లటి నీళ్లను తాగడానికి ఇష్ట పడతారు. కొందరు వేడి నీటిని తాగడానికి ఇష్టపడతారు. అయితే మనం తాగే నీళ్ల యొక్క ఉష్ణోగ్రత మన వ్యక్తిగత ఆసక్తిని బట్టి, నిర్దిష్ట వాతావరణ పరిస్థితులను బట్టి మారవచ్చు. అయితే బాగా వేడి నీళ్లను, విపరీతంగా కూల్ వాటర్ ను కూడా తాగకూడదు.అసలు మనం నీళ్లను తాగేటప్పుడు ఎటువంటి నీళ్లను తాగాలి? వేడి నీళ్లు తాగితే కలిగే ప్రయోజనాలు ఏమిటి? చల్లటి నీళ్లను తాగితే కలిగే ప్రయోజనాలు ఏమిటి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.వేడి నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వేడినీరు శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. మన శరీరం నుండి టాక్సిన్లను బయటకు పంపుతుంది.మన శారీరక బరువు తగ్గడానికి వేడి నీళ్లు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. వేడి నీళ్లను తాగడం వల్ల జలుబు తగ్గుతుంది. గొంతు నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. బహిష్టు నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. ఇక చల్లటి నీటిని తాగడం వల్ల కూడా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే అతి చల్లని నీటిని తాగడం మంచిది కాదు.చల్లటి నీటిని తాగడం వల్ల శారీరక శ్రమ ఎక్కువగా చేసిన వారి శరీర ఉష్ణోగ్రత చల్లబడుతుంది. వారి పనితీరు మెరుగుపడుతుంది. అథ్లెటిక్ ల పనితీరు మెరుగుపడుతుంది. చల్లటి నీరు తాగడం వల్ల కండరాల నొప్పి, వాపు తగ్గుతుంది. తీవ్రమైన శారీరక వ్యాయామం తర్వాత చల్లటి నీళ్లను తాగడం మంచిది.



చల్లటి నీళ్లను తాగడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది.చల్లటి నీరు కూడా బరువు తగ్గించే ప్రయత్నాలకు మద్దతు నిస్తుంది. చల్లటి నీళ్లు శరీరాన్ని మనసును రిఫ్రెష్ చేస్తుంది. ఇది చురుకుదనాన్ని, ఏకాగ్రతను, మానసిక పనితీరును పెంచుతుంది. వడదెబ్బ నుండి ఉపశమనం కలిగిస్తుంది. చల్లటి నీరు తల మరియు మెడ ప్రాంతంలో రక్తనాళాలకు రిలీఫ్ నిస్తుంది.మైగ్రేన్, టెన్షన్ తలనొప్పిని తగ్గిస్తుంది. శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. కాబట్టి వేడి నీళ్లు అయినా, చల్లటి నీళ్లయినా తాగిన వారికి మేలునే చేస్తాయి. కాకుంటే అతి సర్వత్ర వర్జయేత్ తన విషయాన్ని గుర్తుపెట్టుకుని అధిక వేడి, అతి శీతల నీటిని తీసుకోకుండా ఉంటేనే మంచిది.

# పగటిపూట నిద్ర మిమ్మల్ని ఇబ్బందిపెడుతుందా? అయితే ఇలా చెయ్యండి!!



నిద్ర.. చాలామంది జీవితంలో ఇది అతిపెద్ద సమస్య. రాత్రిపూట నిద్రపోకపోవడం కొంతమంది సమస్య అయితే, పట్టపగలు విపరీతమైన నిద్ర వస్తూ ఉండడం మరికొంతమంది సమస్య. పగటిపూట నిద్ర రావడం అనేది ప్రస్తుతం చాలామంది ఫేస్ చేస్తున్న ప్రధాన సమస్య. అయితే పగటిపూట నిద్ర ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెప్తున్నారు. పగటిపూట నిద్రపోతే పనిచేయాలని అనిపించకపోవడం మాత్రమే కాకుండా, మీ ఉత్పాదక శక్తి కూడా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి పగటిపూట పనిచేస్తున్న సమయంలో విపరీతమైన నిద్ర వస్తుంది. దీంతో వారు వారు చేసే ముఖ్యమైన పనిని పూర్తి చేయడానికి చాలా ఇబ్బందిని ఎదుర్కొంటారు. అయితే ఇలాంటి సమస్యను ఫేస్ చేస్తున్నవారు కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ పగటి నిద్ర నుంచి ఉపశమనం ఇచ్చే ఆ చర్యలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది రాత్రి సమయంలో ఎక్కువగా మెలకువగా ఉండి పగటిపూట నిద్రపోతూ ఉంటారు. అలా నిద్రపోయే వారిలో స్లీపింగ్ సైకిల్ చెడిపోతుంది. స్లీపింగ్ సైకిల్ చెడిపోతే శారీరకంగానూ అనేక రుగ్మతలు వస్తాయి. సదరు వ్యక్తుల మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి పగటిపూట నిద్రను నివారించడానికి ముందు రాత్రి పూట నిద్రపోయే సమయాన్ని సెట్ చేసుకోవాలి. రాత్రి 7 నుండి 8 గంటల పాటు నిద్ర పోతే పగటిపూట నిద్ర సమస్య రాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఇక పగటిపూట నిద్రకు అలవాటు పడితే కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, నిద్ర వచ్చినట్టు అనిపిస్తే పదినిమిషాలపాటు నడక మిమ్మల్ని శక్తివంతం చేస్తుందని, నిద్ర పోకుండా ఆపుతుంది అని చెబుతున్నారు. అప్పటికి కూడా మిమ్మల్ని నిద్ర దేవత ఆవహిస్తుంటే ఒక గంట సేపు నిద్రపోయి ఆపై మళ్ళీ ఫ్రెష్ గా లేచి పని చేసుకోవాలని సూచిస్తున్నారు. రాత్రిపూట నిద్రపోకపోతేనే పగటిపూట నిద్ర వస్తుందని, సోమరితనంగా అనిపిస్తుందని చెబుతున్నారు. పగటిపూట ఎక్కువగా మంచం మీద పడుకోవడం మానుకోవాలని, అప్పుడు పగటిపూట నిద్ర రాకుండా ఉంటుందని చెబుతున్నారు. ఏదిఏమైనా రాత్రి నిద్ర మనిషి జీవితంలో కీలకమైన భాగమని పదే పదే చెబుతున్నారు వైద్యనిపుణులు.



# స్పోర్ట్స్ న్యూస్

# సిడ్నీ టెస్టు తర్వాత.. ఉస్మాన్ ఖవాజా రిటైర్మెంట్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో సిడ్నీలో జరగనున్న టెస్టు మ్యాచ్ అతనికి చివరిది కానున్నది. ఆ మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ కానున్నట్లు అతను పేర్కొన్నాడు. 2011లో ఆసీస్ టీమ్‌లోకి వచ్చాడు ఖవాజా. తన తొలి అంతర్జాతీయ మ్యాచ్‌ను సిడ్నీలోనే ఆడాడు. ఆదివారం ప్రారంభం అయ్యే సిడ్నీ టెస్టులో ఒకవేళ తుది జట్టుకు ఖవాజా ఎంపిక అయితే, అప్పుడు అతనికి అది చివరి మ్యాచ్ అవుతుంది. ఆస్ట్రేలియా జట్టు తరపు ఆడిన తొలి ముస్లిం ప్లేయర్ ఖవాజానే. గత 15 ఏళ్ల కెరీర్‌లో ఖవాజా వర్ణవివక్ష ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా తరపున ఇప్పటి వరకు 87 టెస్టులు ఆడాడు.ఉస్మాన్ ఖవాజా పుట్టింది పాకిస్థాన్‌లో. కానీ చిన్నతనంలోనే ఆస్ట్రేలియాకు వలసవెళ్లారు. పాకిస్థాన్‌కు చెందిన ముస్లింగా గర్వపడుతున్నట్లు అతను చెప్పాడు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు తరపున ఆడేది అనుమానమే అని చెప్పారని, కానీ తాను ఆ జట్టుకు ఆడి చూపించినట్లు తెలిపాడు. చిన్నతనంలోనే ఇస్లామాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్లాడు.

# ఆ బంగ్లాదేశ్ ఆటగాడిని వదిలేయండి.. షారుఖ్ ఖాన్‌కు శివసేన వార్నింగ్!





విధించాలనే డిమాండ్ దేశవ్యాప్తంగా వ్యక్తమవుతుంది. భారత్, బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముస్తాఫిజుర్ ఐపీఎల్ 2026 ఆడే వ్యవహారం చర్చనీయాంశమైంది.ఐపీఎల్ 2026 మినీ వేలంలో కేకేఆర్ రూ.9.20 కోట్ల భారీ ధరకు ముస్తాఫిజుర్ అహ్మద్‌ను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. వేలంలో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే)తో పోటీ పడి మరి కేకేఆర్ తీసుకుంది. దాంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన బంగ్లాదేశ్ ఆటగాడిగా ముస్తాఫిజుర్ నిలిచాడు.అయితే బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులు, హత్యల నేపథ్యంలో భారత్‌లో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ముస్తాఫిజుర్‌ను వెంటనే జట్టులో నుంచి తొలగించాలని కేకేఆర్‌ను శివసేన నాయకులు డిమాండ్ చేశారు. కేకేఆర్ ఓనర్ షారుఖ్ ఖాన్‌కు వార్నింగ్ కూడా ఇచ్చారు.'ప్రస్తుతం దేశం మొత్తం బంగ్లాదేశ్‌పై కోపంగా ఉంది. ఈ పరిస్థితిలో బంగ్లాదేశీయులతో సంబంధం ఉన్న ఎవరైనా ప్రజాగ్రహానికి లోనవుతారు. షారుఖ్ ఖాన్ టార్గెట్ అవ్వక ముందే బంగ్లాదేశ్ ఆటగాడిని జట్టు నుంచి తొలగించడం మంచిది. ఇది షారుఖ్ ఖాన్‌తో పాటు దేశానికి శ్రేయాస్కారం.'అని శివసేన నాయకుడు సంజయ్ నిరుపమ్ హెచ్చరించారు.మరోవైపు ఉద్ధవ్ ఠాక్రే శివసేన(యూబీటీ) ప్రతినిధి ఆనంద్ దూబే అయితే బంగ్లాదేశ్ ఆటగాళ్లు.. ఐపీఎల్ ఆడకుండా నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. 'పాకిస్థాన్ ఆటగాళ్ల తరహాలోనే బంగ్లాదేశ్ ప్లేయర్లను కూడా ఐపీఎల్ ఆడకుండా నిషేధం విధించాలి. బంగ్లాదేశ్‌లో మన హిందూ సోదర సోదరీమణులను చంపడం చూడలేకపోతున్నాం. షారుఖ్ ఖాన్ వెంటనే ముస్తాఫిజుర్ అహ్మద్‌ను జట్టు నుంచి తొలగించాలి. భారత ప్రజల మనోభావాలని అతను అర్థం చేసుకోవాలి.'అని ఆనంద్ దూబే సూచించారు.

# ఈ సారి టీ20 ప్రపంచకప్‌ను ఎవడూ చూడడు: అశ్విన్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ)పై టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు గుప్పించాడు. ఐసీసీ అనాలోచిత నిర్ణయం ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి తీరని నష్టం చేయనుందన్నాడు. ఈ మెగా టోర్నీని ఎవడూ చూడడని తెలిపాడు. వ్యూయర్‌షిప్ దారుణంగా పడిపోనుందని హెచ్చరించాడు.ఐసీసీ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 8 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనుంది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఈ టోర్నీ షెడ్యూల్ గురించి మాట్లాడిన అశ్విన్.. ఐసీసీపై విమర్శలు గుప్పించాడు. గ్రూప్ స్టేజ్‌లో భారత్ మ్యాచ్‌లను అసోసియేట్ దేశాలతో షెడ్యూల్ చేయడాన్ని అశ్విన్ తప్పుబట్టాడు. మ్యాచ్‌లు ఏకపక్షంగా సాగి ఈ మెగా టోర్నీపై అభిమానుల ఆసక్తి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించాడు.'ఈ సారి ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని ఎవరూ చూడరు. ఇండియా వర్సెస్ యూఎస్ఏ, ఇండియా వర్సెస్ నమీబియా.. ఇవన్నీ ప్రపంచకప్‌కు అభిమానులను దూరం చేసే మ్యాచ్‌లు. ఒకప్పుడు ప్రపంచకప్‌లు నాలుగేళ్లకు ఒకసారి జరిగేవి. దానివల్ల ఆ టోర్నీపై సహజంగానే ఆసక్తి పెరిగేది. అప్పట్లో తొలి రౌండ్‌లో భారత జట్టు.. ఇంగ్లండ్, శ్రీలంక వంటి పటిష్టమైన జట్లతో తలపడేది. ఆ మ్యాచ్‌లు కూడా సరదాగా ఉండేవి.నేను స్కూల్‌లో ఉన్నప్పుడు.. 1996, 1999, 2003 వన్డే ప్రపంచకప్‌లు నాలుగేళ్లకు ఒకసారి జరిగాయి. మేం ప్రపంచకప్ కార్డ్స్ సేకరించి ఆడుకునేవాళ్లం. మ్యాచ్‌ల షెడ్యూల్స్ ప్రింట్ తీసుకోవడం, న్యూస్ పేపర్ కట్టింగ్స్‌ను తీసి దాచుకునేవాళ్లం. ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసేవాళ్లం. ఆ నిరీక్షణ మ్యాచ్‌లపై మరింత ఆసక్తిని పెంచేది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 నుంచి 20 జట్లు బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే. దాంతో 20 జట్లను ఐదు గ్రూప్‌లు విభజించి లీగ్ మ్యాచ్‌లను నిర్వహిస్తున్నారు. 2014, 2016, 2021, 2022 టోర్నీల్లో మాత్రం టాప్ ర్యాంక్ దేశాలు నేరుగా సూపర్ 10/12 ఆడేవి. మిగతా అసోసియేట్ దేశాలు గ్రూప్ స్టేజి ఆడి వచ్చేవి. కోవిడ్ కారణంగా 2020లో జరగాల్సిన టీ20 ప్రపంచకప్ 2021కి వాయిదా పడింది. మిగతా టోర్నీలన్నీ రెండేళ్లకు ఒకసారి జరిగింది.





# కొత్త ఏడాది కోహ్లీని ఊరిస్తున్న 5 రికార్డులు!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు.ఈ ఏడాది మార్చి చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ 9 వేల పరుగుల మైలురాయి అందుకోనున్నాడు. ప్రస్తుతం అతను 259 ఇన్నింగ్స్‌ల్లో 8661 పరుగులతో ఉన్నాడు. మరో 339 పరుగులు చేస్తే ఈ రికార్డ్ కోహ్లీ వశం కానుంది. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతేకాకుండా ఒక్క ఫ్రాంచైజీ తరఫునే ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా నిలవనున్నాడు. గత మూడు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఈ రికార్డ్ నమోదు చేయడం పెద్ద కష్టమేం కాదు. కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.ఐపీఎల్‌లో 300 సిక్సర్ల మార్కును చేరుకోవడానికి కోహ్లీ కేవలం 9 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 9 సిక్సర్లు బాదితే.. కోహ్లీ పేరిట ఈ రికార్డ్ నమోదు కానుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లీ నిలవనున్నాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్(357), రోహిత్ శర్మ(302) విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు.అంతర్జాతీయ వన్డేల్లో 15 వేల పరుగుల మైలురాయికి విరాట్ కోహ్లీ 443 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 296 ఇన్నింగ్స్‌ల్లో 14557 పరుగులు చేశాడు. మరో 443 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 15 వేల పరుగుల మైలు రాయి అందుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఓవరాల్‌గా రెండో ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర రికార్డ్‌ను బద్దలు కొట్టేందుకు కోహ్లీ 42 పరుగుల దూరంలో నిలిచాడు. మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. సంగక్కర మూడు ఫార్మాట్లలో కలిసి 28,016 పరుగులు చేయగా.. 623 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 27,975 రన్స్ చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే అప్‌కమింగ్ వన్డే సిరీస్‌లో ఈ రికార్డ్ బద్దలయ్యే అవకాశం ఉంది. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా కూడా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో 150 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డ్ అందుకోనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 145 అర్ధ శతకాలతో ఉన్నాడు. మరో 5 హాఫ్ సెంచరీలు బాదితే ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 164 అగ్రస్థానంలో ఉన్నాడు. సెంచరీలను కలిపి లెక్కిస్తే కోహ్లీ 229 సార్లు 50+ రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 264 సార్లు 50 ప్లస్ రన్స్ సాధించాడు.

## కావ్యపాప జట్టుపై విరుచుకుపడిన ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్!

కొత్త ఏడాది వేళ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షంతో అభిమానులను హుషారెత్తించారు. ఎస్ఏ20 లీగ్ నాలుగో సీజన్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో పర్ల్ రాయల్స్ కెప్టెన్ డేవిడ్ మిల్లర్ అద్భుత ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు ఈ సీజన్‌లో మొదటి విజయాన్ని అందించారు. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌పై మిల్లర్ విధ్వంసం చూసి ఢిల్లీ క్యాపిటల్స్ (ఆఅ) యాజమాన్యం పండగ చేసుకుంటోంది.ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ జట్టు అయిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ విశ్వరూపం చూపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ టీమ్ 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో పర్ల్ రాయల్స్ టీమ్ కేవలం 35 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మార్కో యాన్సెన్, అన్రిచ్ నోర్జ్టే ధాటికి రాయల్స్ కుప్పకూలుతుందనుకున్న సమయంలో డేవిడ్ మిల్లర్ క్రీజులోకి వచ్చి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు.డేవిడ్ మిల్లర్ కేవలం 38 బంతుల్లోనే 71 పరుగులు(నాటౌట్) చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. మిల్లర్‌కు తోడుగా కీగన్ (45) నిలకడగా ఆడటంతో వీరిద్దరూ ఐదో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు వెళ్లినా, మిల్లర్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే సిక్సర్‌తో జట్టును గెలిపించారు. ఈ మెరుపు ఇన్నింగ్స్ చూసిన ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ కేవలం రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌కే మిల్లర్‌ను దక్కించుకోవడం విశేషం.

# వారి వల్లే అర్జున్ టెండూల్కర్ కెరీర్ నాశనం: యోగ్‌రాజ్ సింగ్

అర్జున్ టెండూల్కర్ తన తండ్రి సచిన్ టెండూల్కర్‌లా బ్యాటింగ్ చేయగలడని, కోచ్‌లే అతన్ని తప్పుదోవ పట్టించారని మాజీ క్రికెటర్ యోగ్ రాజ్ సింగ్ అన్నాడు. అర్జున్ టెండూల్కర్‌ను ఓపెనర్‌గా ఆడించాలనే తన సలహాను ముంబై ఇండియన్స్ పట్టించుకోలేదని కూడా యోగ్ రాజ్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఇప్పటికైనా అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌ను పక్కనపెట్టి పూర్తిగా బ్యాటింగ్‌పైనే ఫోకస్ పెట్టాలని సూచించాడు.పేస్ ఆల్‌రౌండర్ అయిన అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌లో గోవాకు ఆడుతున్నాడు. ముంబై తరఫున దేశవాళీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అర్జున్.. ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో గోవాకు మారాడు. గోవా తరఫున అరంగేట్ర రంజీ మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ వచ్చి మరీ ఈ శతకాన్ని అందుకున్నాడు. బౌలింగ్‌లో పెద్దగా ప్రభావం చూపించడం లేదు.తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యోగ్‌రాజ్ సింగ్.. అర్జున్ టెండూల్కర్ విషయంలో జరుగుతున్న తప్పిదాన్ని వెల్లడించాడు. అతను సచిన్ టెండూల్కర్ తరహాలో మంచి బ్యాటర్ అని, కానీ కోచ్‌లు అతన్ని బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా శిక్షణ ఇస్తూ తప్పుదోవ పట్టించారని తెలిపాడు. కొన్నాళ్లు అర్జున్ టెండూల్కర్ తన క్యాంప్‌లో శిక్షణ తీసుకున్నాడని, తన క్యాంప్‌కు వచ్చే వరకు అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం కోచ్‌లు ఇవ్వలేదని తనకు చెప్పాడని యోగ్ రాజ్ సింగ్ గుర్తు చేసుకున్నాడు.తన సూచనలతో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసిన అర్జున్.. అనంతరం జరిగిన రంజీ ట్రోఫీలో సెంచరీతో చెలరేగాడని తెలిపాడు. ఇప్పటికైనా అర్జున్ పూర్తిగా బ్యాటింగ్‌పై ఫోకస్ పెట్టాలని చెప్పుకొచ్చాడు. 'కోచ్‌లకు ఏమైందో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌పైనే ఫోకస్ పెడుతున్నారు. ప్రాథమికంగా అతను ఒక బ్యాటర్. అతను ఒక క్యాంప్ కోసం నా అకాడమీకి వచ్చినప్పుడు, అతన్ని దగ్గరగా చూశాను. ఒకరోజు అతనికి బంతి తగిలితే నేనే ఆసుపత్రికి తీసుకెళ్లాను. ఆ తర్వాత అతను కోలుకున్నాడు.బ్యాటింగ్ చేసేందుకు ప్యాడ్లు కట్టుకోమని చెబితే.. 'వాళ్లు నాకు బ్యాటింగ్ చేసే అవకాశం ఇవ్వడం లేదు'అని అర్జున్ నాతో అన్నాడు. నేను అతని బ్యాటింగ్ ఎప్పుడూ చూడలేదు. కాబట్టి ఏమనలేదు. ఇండోర్ నెట్స్‌కు తీసుకెళ్లి బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయించా. అక్కడ అతను బ్యాట్‌తో చెలరేగిపోయాడు. గ్రౌండ్ నలుమూలలా బంతుల్ని బాదాడు. అప్పుడు నేను అతని కోచ్‌ను ' అర్జున్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం ఎందుకు ఇవ్వడం లేదు'అని అడిగాను. కానీ అతను సాకులు చెప్పాడు.తండ్రికి తగ్గ తనయ: బిజినెస్ వరల్డ్‌లో సారా సెన్సేషన్!తండ్రికి తగ్గ తనయ: బిజినెస్ వరల్డ్‌లో సారా సెన్సేషన్!అర్జున్ పక్కా బ్యాటర్ అని, తన తండ్రి సచిన్‌లాగే ఆడుతాడని అతని కోచ్‌కు చెప్పాను. అలా అర్జున్ నా అకాడమిలో ఒక వారం పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఆ తర్వాత కొద్ది రోజులకే రంజీ ట్రోఫీలో సెంచరీ సాధించాడు.అర్జున్ ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్నప్పుడు కూడా .. అతన్ని ఓపెనర్‌గా ఆడించాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాను. కానీ వారు నా సలహాను పట్టించుకోలేదు.'అని యోగ్ రాజ్ సింగ్ చెప్పుకొచ్చాడు. 2022 డిసెంబర్‌లో రంజీ ట్రోఫీలోకి అరంగేట్రం చేసిన అర్జున్ టెండూల్కర్.. తొలి మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు. తన తండ్రి సచిన్ టెండూల్కర్ కూడా 1988లో అరంగేట్ర రంజీ మ్యాచ్‌లోనే గుజరాత్‌పై సెంచరీ బాదాడు.



# ప్రేయసితో రొమాంటిక్ ఫొటోలు షేర్ చేసిన హార్దిక్ పాండ్యా.. బెస్ట్ జోడీ అంటూ నెటిజన్ల కామెంట్స్

స్టార్ క్రికెటర్, టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచారు. భార్య నటాషాతో విడాకుల అనంతరం హార్దిక్ మళ్లీ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా తెగ ప్రచారం జరుగుతోంది మోడల్, నటి మహియెకా శర్మ తో డేటింగ్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో టాక్ నడుస్తోంది.ఈ రూమర్స్ వేళ ఇటీవలే వీరిద్దరూ సన్నిహితంగా ఉన్న ఫొటోలను కూడా తరచూ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు తాజాగా న్యూఇయర్ సందర్భంగా హార్దిక్.. తన ప్రేయసితో ఉన్న కొన్ని రొమాంటిక్ ఫొటోలను షేర్ చేశారు. ఇద్దరూ మెరూన్ కలర్ దుస్తుల్లో ఫొటోలకు ఫోజులిచ్చారు. వీటితోపాటూ మరికొన్ని ఫొటోలను కూడా స్టార్ క్రికెటర్ అభిమానులతో షేర్ చేసుకున్నారు. ఈ ఫొటోలకు ఎలాంటి క్యాప్షన్ జోడించలేదు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు 'బెస్ట్ జోడీ' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.నటాషాతో విడాకులు ప్రకటించిన అనంతరం పాండ్య బ్రిటీష్ సింగర్ జాస్మిన్ వాలియాతో కొన్నిరోజులు డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇది కూడా కొన్నిరోజులకే బ్రేకప్ అవ్వగా.. తాజాగా మహియెకా శర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరలవుతున్నాయి. అందుకు అనుగుణంగానే వీరిద్దరూ అనేకసార్లు కలిసి కెమెరాకు చిక్కారు కూడా. ఇక ఇద్దరూ సన్నిహితంగా ఉన్న ఫొటోలను కూడా తమ ఇన్‌స్టా ఖాతాల్లో షేర్ చేస్తూ తమ బంధం గురించి బయటపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.






# శంబాల దూకుడు తగ్గలేదు..!



ఆది సాయి కుమార్ హీరోగా యుగంధర్ ముని డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా శంబాల. ఈ సినిమాపై మొదటి నుంచి ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ ఏర్పడింది. సినిమా టీజర్, ట్రైలర్ ఇంప్రెస్ చేయడంతో పాటు డిసెంబర్ 25 క్రిస్మస్ కి రిలీజైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. కొన్నాళ్లుగా ఆది సాయి కుమార్ సినిమాలు ఆడియన్స్ ని అలరించలేకపోతున్నాయి. ఈ క్రమంలో శంబాల సినిమా ఆడియన్స్ ని ఎంగేజ్ చేయడమే కాదు మంచి కలెక్షన్స్ తో దూసుకెళ్తుంది. బుక్ మై షోలో శంబాల సినిమాకు.. ఐతే శంబాల సినిమా రిలీజై వారం అవుతుంది. కొత్తగా న్యూ ఇయర్ కి కొత్త సినిమాలు రిలీజ్ అయ్యాయి. అందులో సైక్ సిద్ధార్థ్, వనవీర ఉన్నాయి. ఐతే ఈ రెండు సినిమాలకు అంత గొప్ప టాక్ రాలేదు. అంతేకాదు వారం ముందు రిలీజైన శంబాలకి న్యూ ఇయర్ రోజు మంచి ఫుట్ ఫాల్స్ పడ్డాయి. బుక్ మై షోలో శంబాల సినిమాకు న్యూ ఇయర్ రోజు 45 వేల టికెట్స్ బుకింగ్ అయ్యాయి. ఆ తర్వాత రోషన్ మేక ఛాంపియన్ సినిమా 18 వేల టికెట్స్ బుకింగ్ తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఐతే ఎప్పుడో డిసెంబర్ రెండో వారం రిలీజైన అఖండ 2 సినిమాకు ఇంకా బుక్ మైక్ షో బుకింగ్స్ బాగున్నాయి. అఖండ 2 సినిమాకు న్యూ ఇయర్ రోజు 16 వేల దాకా టికెట్స్ బుక్ అయ్యాయి. అఖండ 2 సినిమా డిసెంబర్ 12న రిలీజైంది. సినిమా రిలీజై 18 రోజులు అవుతున్నా 3 వారాల తర్వాత కూడా సినిమాకు మంచి బుకింగ్స్ జరుగుతున్నాయి. కంటెంట్ ఉన్న సినిమాలకు ఆడియన్స్.. న్యూ ఇయర్ బాక్సాఫీస్ రేసులో వారం ముందు రిలీజైన శంబాల దూకుడు చూపిస్తుంది. ఈ సినిమా సక్సెస్ తో ఆది సాయి కుమార్ సూపర్ హ్యాపీగా ఉన్నాడు. శంబాల సినిమా విషయంలో ఆది మొదటి నుంచి చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఆ నమ్మకమే నిజం చేస్తూ ప్రేక్షకుల నుంచి ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకుంది. ఆది హిట్ తో సాయి కుమార్ కూడా మంచి జోష్ లో ఉన్నారు. కంటెంట్ ఉన్న సినిమాలకు ఆడియన్స్ ఎప్పుడు తమ ఆమోదాన్ని తెలుపుతారు. ఆది సాయి కుమార్ శంబాల సినిమా సైన్స్ తో పాటు ఫిక్షనల్ కూడా యాడ్ అవడంతో సినిమాపై హ్యూజ్ బజ్ ఏర్పడింది. ఐతే సినిమా కూడా అదే రేంజ్ లో ఉండటంతో ఎక్స్ పెక్టేషన్స్ రీచ్ అయ్యింది. న్యూ ఇయర్ కి రిలీజైన సినిమాల పైన కూడా శంబాల డామినేషన్ చూపిస్తుంది. చూస్తుంటే ఈ వారం కూడా శంబాల సినిమా బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటేలా ఉంది. ఆది సాయి కుమార్ ఈ సక్సెస్ తో కెరీర్ లో ఎనర్జీ నింపుకునే ఛాన్స్ ఉంటుంది. శంబాల తర్వాత నెక్స్ట్ కూడా ఆయన నుంచి ఇలాంటి సినిమాలే ఆశిస్తున్నారు ఆడియన్స్.



# హీరోయిన్ సెంటిమెంట్ హీరోకి ప్లస్ అయ్యేనా!



దర్శకులు కంటెంట్ ని ఎంత బలంగా నమ్ముతారా? నిర్మాతలు సక్సెస్ సెంటిమెంట్ ని కూడా అంతే బలంగా విశ్వషిస్తారు. సక్సెస్ ఫుల్ కంటెంట్ తో పాటు, సినిమా రిలీజ్ అయ్యే ముహూర్తం కూడా బాగుండాలి. అప్పుడే అనుకున్న పని దిగ్విజయంగా పూర్తవుతుందన్నది చాలా మంది దర్శక, నిర్మాతలు నమ్ముతారు. అందుకే రిలీజ్ విషయంలో రకరకాల ప్రామాణికాలను దృష్టిలో పెట్టుకుని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంటారు. ముఖ్యంగా సక్సస్ అన్నది ఎక్కువగా ఏ సీజన్ లో రిపీట్ అవుతుంది? అందుకు కారణమైన వారు ఎవరై ఉంటారు? ఇలా కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. అలాంటి వ్యక్తే భర్తగా రావాలనుకుంటున్నా ఈ సంక్రాంతి కానుకగా, నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా నటించిన 'అనగనగా ఒక రాజు' రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. 'ది రాజాసాబ్', 'భర్తమహాశయులకు విజ్ఞప్తి', 'మన శంకర వరప్రసాద్ గారు'లాంటి అగ్ర సినిమాలున్నా? రాజు మాత్రం ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. రెట్టించిన నమ్మకంతో బరిలోకి దిగుతున్నాడు. 'జాతిరత్నాలు' తర్వాత నవీర్ పొలిశెట్టికి సరైన హిట్ పడలేదు. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో ఓ ప్రయత్నం చేసినా పనవ్వలేదు. దీంతో రెండేళ్ల గ్యాప్ అనంతరం 'అనగనగా ఒక రాజు'గా ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. అయితే ఈ సినిమాకు మీనాక్షి చౌదరి సంక్రాంతి సక్సెస్ సెంటిమెంట్ ఎంత వరకూ కలిసొస్తుందో? చూడాలి. గత ఏడాది అమ్మడు నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా సంక్రాంతి సీజన్ కే రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఏకంగా 300 కోట్ల వసూళ్లను సాధించింది. అంతకు ముందు 'గుంటూరు కారం' 2024 సంక్రాంతికే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇందులో మెయిన్ లీడ్ శ్రీలీల పోషించినా..సెకెండ్ లీడ్ లో మీనాక్షి అలరించింది. ఆ సినిమా కూడా మంచి విజయం సాధించింది. అలా సంక్రాంతి సీజన్ అన్నది మీనాక్షి సక్సెస్ పరంగా కలిసొచ్చింది. ఈ నేపథ్యంలో మరోసారి యంగ్ హీరోతో కలిసి ఈ సంక్రాంతి రచ్చకు రెడీ అయింది మీనాక్షి. మరి ఈ సెంటిమెంట్ ఈ సారి కూడా కలిసొచ్చేనా? లేదా? అన్నది చూడాలి. కలిసొచ్చిందంటే? సంక్రాంతి రిలీజ్ లకు మీనాక్షి మరింత బ్రాండ్ గా మారిపోతుంది. మీనాక్షి కి సైతం ఈ సక్సెస్ ఎంతో కీలకమైంది. సంక్రాంతికి వస్తున్నాంతో బ్లాక్ బస్టర్ అందుకున్నా? ఆ తర్వాత అవకాశాలు అందుకోవడంలో మాత్రం బాగా వెనుకబడింది. ఆ సినిమాకు సంబంధించి క్రెడిట్ అంతా ఐశ్వర్యా రాజేష్ ఖాతాలోకే వెళ్లింది. దీంతో మీనాక్షి చౌదరి ట్యాలెంట్ ఉన్నా? అవకాశాలు లేక ఖాళీగా గడిపింది. మరి ఈ హిట్ తోనైనా కొత్త ఏడాదిలో బిజీ అవుతుందేమో చూడాలి.

# శంకర వరప్రసాద్ కోసం 'పెద్ది' త్యాగం...!



: కొత్త ఏడాది సందర్భంగా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న చాలా సినిమాలకు సంబంధించిన పోస్టర్స్, టీజర్స్, ఇంకా రకరకాల ప్రమోషన్ స్టఫ్ ను విడుదల చేయడం జరిగింది. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు పోస్టర్స్ వచ్చాయి. కానీ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాకు సంబంధించి ఎలాంటి అప్డేట్ రాలేదు. కనీసం రామ్ చరణ్ కొత్త పోస్టర్ వస్తుందని అంతా ఆశించారు. కానీ రామ్ చరణ్ అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేసే విధంగా సినిమా పోస్టర్ కాదు కదా కనీసం చిన్న అప్డేట్ కూడా ఇవ్వలేదు. దాంతో మెగా ఫ్యాన్స్ ముఖ్యంగా చరణ్ ఫ్యాన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సినిమా పూర్తి చేసిన బుచ్చిబాబు ప్రమోషన్ విషయంలో నెమ్మదిగా ఉండటం ఏమాత్రం కరెక్ట్ కాదంటూ చాలా మంది విమర్శిస్తున్నారు. అయితే కొత్త సంవత్సరం కానుక రాకపోవడం వెనుక వేరే కారణం ఉందని తెలుస్తోంది. మన శంకరవరప్రసాద్ గారు సినిమా సంక్రాంతికి... ఈ సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాను విడుదల చేయబోతున్నారు. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొత్త ఏడాదిలోనూ ఆ సినిమా నుంచి వరుస ప్రమోషనల్ వీడియోలు, ఫోటోలు వచ్చాయి. ఇలాంటి సమయంలో శంకర వరప్రసాద్ నుంచి ప్రేక్షకుల దృష్టిని మరల్చడం ఇష్టం లేకపోవడం వల్లే పెద్ది నుంచి ఎలాంటి అప్డేట్ రాలేదు అనేది ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. కొత్త సంవత్సరం అనేది ఖచ్చితంగా చాలా ముఖ్యమైన సందర్భం అనడంలో సందేహం లేదు. అలాంటి సందర్భంలో సినిమా నుంచి పోస్టర్‌ను విడుదల చేస్తే కచ్చితంగా మంచి రీచ్ ఉంటుంది. అయినా కూడా మెగాస్టార్ కోసం మెగా పవర్ స్టార్ సినిమా ను కాస్త సైలెంట్ చేసి పెట్టారు. ఎప్పుడైతే మన శంకరవర ప్రసాద్ గారు బయటకు వస్తారో అప్పటి నుంచి పెద్ది సందడి షురూ అయ్యే అవకాశం ఉంది. రామ్ చరణ్ పెద్ది సినిమాను సమ్మర్‌లో... కొత్త సంవత్సరం సందర్భంగా పెద్ది త్యాగం చేసి మొత్తం స్పేస్ ను మన శంకరవర ప్రసాద్ గారు కి ఇచ్చాడు అనేది చాలా మంది అంటున్న మాట. తండ్రి సినిమా కోసం రామ్ చరణ్ తన పెద్ది సినిమాను కాస్త సైలెంట్ చేశాడు అంతే. అయితే పెద్దికి ఉన్న స్టామినా నేపథ్యంలో విడుదలకు రెండు మూడు వారాల ముందు ప్రమోషన్ మొదలు పెట్టినా కచ్చితంగా రీచ్ విపరీతంగా దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే వచ్చిన పాట ఓ రేంజ్ లో హిట్ అయింది. వెంటనే మరో పాటను విడుదల చేయాల్సి ఉన్నా మన శంకర వరప్రసాద్ ప్రమోషన్ కి అడ్డు అనే ఉద్దేశంతోనూ పాటను వాయిదా వేశారని తెలుస్తోంది. మొత్తానికి శంకర వరప్రసాద్ కోసం పెద్ది చాలా త్యాగం అయితే చేస్తున్నాడు. అందుకు తగ్గట్లుగానే అనిల్ రావిపూడి జోరు మీద ఉండి ప్రమోషన్ చేస్తున్నాడు. తాజాగా నయనతార సైతం కెమెరా ముందుకు వచ్చి ప్రమోషన్ వీడియోలో కనిపించింది. రామ్ చరణ్, చిరంజీవి సూపర్ హిట్... రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న పెద్ది సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో సమ్మర్ లో భారీ ఎత్తున విడుదల చేయడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. బుచ్చిబాబు దర్శకుడిగా ఇది రెండో సినిమానే అయినా కూడా అద్భుతంగా చిత్రీకరించాడు అంటూ మేకర్స్ చెబుతున్నారు. రంగస్థలం తర్వాత చరణ్ నుంచి ఆ స్థాయి సినిమా గా ఈ సినిమా నిలుస్తుందని అంతా నమ్మకంగా ఉన్నారు. 2026 లో చరణ్ తో పాటు బుచ్చిబాబుకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ దక్కుతుందని మెగా ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. ఇక ఈ సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు సినిమా రానున్న నేపథ్యంలో చిరంజీవి ఈ ఏడాదిని చాలా గ్రాండ్ గా ఆరంభించి, ముందు ముందు రాబోతున్న మెగా సినిమాలకు బూస్ట్‌గా నిలుస్తారని అంతా నమ్మకంగా ఉన్నారు. తండ్రి కొడుకులు ఇద్దరూ ఈ ఏడాది భారీ హిట్స్ కొట్టాలని మెగా ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. మరి మన శంకరవరప్రసాద్ గారు, పెద్ది సినిమాలు ఎలా ప్రేక్షకులను మెప్పిస్తాయి, ఎంత మేరకు వసూళ్లు రాబడుతాయి అనేది చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**